# క్రైమ్ కౌంటర్

webisite:www.crimecounter.in

ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం

తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 185 సోమవారం 16- 03 - 2026 పేజీలు : 8 వెల. 2/-

Printed by Guntur, Prakasam, Krishna , Circulated From Guntur, Prakasam, Krishna , Kakinada, Anantapur, NTR, Ongole, Visakapatnam, Eluru, Telangana



## రిపోర్టర్లు కావలెను

క్రైమ్ కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్‌చార్జీలు
- నియోజక వర్గ ఇన్‌చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349



## ముఖ్య ప్రకటనలు

మీ ఇంట వివాహాది శుభకార్యములు
మీ పెళ్లిరోజు, పుట్టినరోజు మరియు
మీ వ్యాపార ఇతర కార్యముల కొరకు మా పత్రికలో
అతి తక్కువ ధరలకు ప్రకటనలు వేయబడును.

ఇతర వివరముల కొరకు
క్రైం కౌంటర్ దినపత్రిక ఉమ్మడి రాష్ట్రం కార్యాలయం
సత్తెనపల్లి, ఆంధ్రప్రదేశ్

Ph.No: 98497 07349


# ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ పై డ్రగ్స్ కేసు...



# సీఎం సీరియస్



మార్చి 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్): మొయినాబాద్ డ్రగ్స్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ వ్యవహారంపై ఏపీ సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మహేశ్‌పై ఆరోపణలను చంద్రబాబు సీరియస్‌గా తీసుకున్నారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఎంపీ మహేష్‌ను పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. ఆరోపణలకు సంబంధించి వివరణ కోరుతూ పుట్టా మహేశ్‌కు నోటీసులు ఇవ్వాలని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌ను చంద్రబాబు ఆదేశించారు ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ డ్రగ్స్ కేసులో పట్టుబడిన అంశంపై నివేదిక ఇవ్వాలని పల్లా శ్రీనివాస్‌ను సీఎం చంద్రబాబు ఆదేశించారు డ్రగ్స్ వంటి ఘటనల్లో ఎవరు ఉన్నా ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వ్యక్తులు, నేతలు చేసే తప్పులకు పార్టీ నష్టపోయే పరిస్థితి రానివ్వనని సీఎం చంద్రబాబు తేల్చి చెప్పారు. కాగా, డ్రగ్స్ కేసులో అరెస్టైన పుట్టా మహేశ్‌కు స్టేషన్ బెయిల్ లభించడంతో విడుదలయ్యారు.



## పోలీసుల ఎదుట

### లొంగిపోయిన 11 మంది నక్సలైట్లు

**భువనేశ్వర్, మార్చి 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఒడిశాలోని కలహండి జిల్లాలో ఆదివారం 11 మంది నక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయారు. వీరిలో ఒక డివిజనల్ కమిటీ మెంబర్, నలుగురు ఏరియా కమిటీ మెంబర్లు, ఆరుగురు పార్టీ మెంబర్లు ఉన్నారు. లు, 1 రైఫిల్, 1 12-బోర్ గన్, 2 సింగిల్ షాట్ ఆయుధాలను వీరు అధికారులకు అప్పగించారు. లొంగిపోయిన నక్సలైట్లలో చాలా మంది బస్తర్ ప్రాంతంలోని వివిధ జిల్లాలకు చెందిన వారిగా అధికారులు గుర్తించారు. ఈ 11 మంది నక్సలైట్లపై ప్రభుత్వం గతంలో 1 కోటి 34 లక్షల రూపాయల భారీ నగదు బహుమతిని (ఇనామ్) ప్రకటించి

2లో



## నెతన్యాహును వెంటాడి చంపుతాం: ఇరాన్ మిలిటరీ

**ఇంటర్నెట్ డెస్క్:** ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు గత కొంతకాలంగా బహిరంగ కార్యక్రమాల్లో కనిపించకపోవడంతో రకరకాల వదంతులు బయలుదేరాయి. ఈ నేపథ్యంలో ఆదివారం ఇరానియన్ రెవల్యూషనరీ గార్డ్స్ ఘాటు హెచ్చరిక చేసింది. నెతన్యాహు బతికి ఉన్నట్టే అయితే ఆయనను వెంటాడి మరీ అంతమొందిస్తామని హెచ్చరించింది. సోషల్ మీడియాలో ఈ మేరకు గట్టి వార్నింగ్ ఇచ్చింది. చిన్నారులను పొట్టనపెట్టుకున్న ఆయనను వదిలిపెట్టబోమని స్పష్టం చేసింది. ఇరాన్, ఇజ్రాయెల్-అమెరికా ఘర్షణలు మొదలై ఇప్పటికే రెండు వారాలు గడిచిపోయాయి. మరోవైపు, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కొన్ని రోజులుగా బహిరంగ ప్రదేశాల్లో కనిపించకపోవడంతో ఆయన ఆచూకీ విషయంలో రకరకాల వదంతులు వ్యాపించాయి. ఈ క్రమంలో ఇటీవల నెతన్యాహు పత్రికా సమావేశానికి సంబంధించిన వీడియో విడుదల కావడంతో అనుమానాలు మరింత బలపడ్డాయి. వీడియోలో నెతన్యాహు చేతికి ఏకంగా ఆరు వేళ్లు ఉండటం గమనించిన కొందరు అది ఏఐతో చేసిన వీడియో అని కామెంట్ చేశారు. ఈ క్రమంలో అమెరికా రాజకీయాల విశ్లేషకురాలు కాండిస్ ఓవెన్స్ కూడా నెతన్యాహు ఎక్కడ? అని ప్రశ్నించడం మరింత కలకలం రేపింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం కూడా స్పందించింది. ప్రధాని క్షేమంగా ఉన్నారని ఎక్స్ వేదికగా స్పష్టం చేసింది. నెట్టింట ప్రచారంలో ఉన్న వదంతులను కొట్టిపారేసింది. ఇక నెతన్యాహు తనయుడు కూడా కొన్ని రోజులుగా కనిపించట్లేదన్న వార్త కూడా ప్రస్తుతం కలకలం రేపుతోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆయన మార్చ్ 9 నుంచి ఎలాంటి పోస్టులు పెట్టకపోవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. ఇక ఈ యుద్ధంలో ఇప్పటివరకూ దాదాపు 2 వేల మంది మరణించగా వారిలో అధిక శాతం మంది ఇరాన్ పౌరులేనని అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి.

## నెల్లూరు రూరల్ ప్రగతి పథం..

### రూ.2 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన




**నెల్లూరు, మార్చి 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల జోరు కొనసాగుతోంది. రామకోటయ్య నగర్ లో రూ.2 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఇద్దరు నేతలు ఒకరిపై ఒకరు ప్రశంసలు కురిపించుకుంటూనే, గత ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి(ఖశ్రీఎతీవసఎ రాతీఅసష్ఘుతీ =వసఎ) మాట్లాడుతూ..'రామకోటయ్య నగర్ ప్రజలతో నాకు ఎంతో అనుబంధం ఉంది. ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అధికారంలో ఉన్నా లేకపోయినా నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి. నన్ను ఎమ్మెల్యే కంటే మీ కుటుంబ సభ్యుడిగా చూసుకుంటేనే నాకు సంతోషం. ఏ చిన్న సమస్య ఉన్నా నాకు నేరుగా ఫోన్ చేయండి, వెంటనే స్పందిస్తా. ఎక్కడైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుని వెళ్దాం'

2లో

## ఎస్ఐఆర్.. బీజేపీ తెచ్చిన పథకం కాదు: ఏపీ బీజేపీ చీఫ్

**విజయవాడ, మార్చి 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) అనేది ప్రతి ఏటా జరిగే నిరంతర ప్రక్రియ అని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పి.వి.ఎన్.మాధవ్ స్పష్టం చేశారు. కొత్త ఓటర్ల నమోదు, అభ్యంతరాల తొలగింపు ప్రక్రియ జరుగుతూ ఉంటుందన్నారు. ఆదివారం విజయవాడలో ఎస్ఐఆర్‌పై ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ జరిగింది. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ చీఫ్ పి.వి.ఎన్.మాధవ్ మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ అనేది బీజేపీ లేదా కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన పథకం కాదని తెలిపారు. ఇది 2002 నుండి అమల్లో ఉందని గుర్తు చేశారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కూడా ఇది జరిగిందని వివరించారు. ఈసారి ఆధునిక టెక్నాలజీ వినియోగించడం వల్ల ఓటర్ల జాబితాలో అనర్హుల తొలగింపు ప్రక్రియ పారదర్శకతతో జరుగుతోందని చెప్పారు. బిహార్ ఎన్నికల సమయంలో దీనిపై పెద్ద ఎత్తున చర్చ జరిగిందని గుర్తు చేశారు. ప్రతిపక్షాలు దీనిపై అనవసర రాద్ధాంతం చేశాయని చెప్పుకొచ్చారు. పార్లమెంటులో ఈ అంశంపై స్పష్టతనిస్తూ ప్రతిపక్షాల విమర్శలను కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తిప్పికొట్టారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఎస్ఐఆర్‌పై చర్చించామన్నారు. న్యూఢిల్లీలోని ఎలక్షన్ కమిషనర్ కార్యాలయం ముందు గత మూడు రోజులుగా ధర్నా జరుగుతోందని తెలిపారు. ఇప్పటికే నాలుగు రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ పూర్తయిందని.. మరో 22 రాష్ట్రాల్లో ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ మహత్తర కార్యక్రమం ప్రారంభం కాబోతుందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సైతం చురుగ్గా పాల్గొనేలా.. ఈ యజ్ఞాన్ని దిగ్విజయంగా ముందుకు తీసుకెళ్లేలా అందరూ కృషి చేయాలని ఏపీ బీజేపీ చీఫ్ పిలుపునిచ్చారు. వ్యవస్థలో అందరూ భాగస్వామ్యం పంచుకోవాలనే ఉద్దేశంతోనే ఈ వర్క్‌షాప్ ఏర్పాటు

2లో



## జనసేన బలోపేతానికి కృషి : నాగబాబు



**విశాఖపట్నం, మార్చి 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** జనసేన పార్టీ బలోపేతానికి అన్నివిధాలుగా కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ, ఆ పార్టీ జనరల్ సెక్రటరీ నాగబాబు వ్యాఖ్యానించారు. ఈరోజు (ఆదివారం) విశాఖపట్నం పర్యటనలో భాగంగా కార్యకర్తలు ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో నాగబాబు పాల్గొని మాట్లాడారు. పార్టీ కుటుంబం లాంటిదని.. హై కమాండ్ ఆదేశిస్తే స్థానిక ఎన్నికల్లో పాలుపంచుకుంటానని తెలిపారు. జనసేన సభ్యత్వం నమోదుకు అన్నివర్గాల ప్రజలు ముందుకు వస్తున్నారని వివరించారు. గతంలో కంటే సభ్యత్వం రెట్టింపు అయిందని నాగబాబు పేర్కొన్నారు. విశాఖపట్నంలోని మధురవాడలో 7వ వార్డు జనసేన పార్టీ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నాగబాబు, భీమిలి జనసేన పార్టీ ఇన్‌చార్జ్ సందీప్ పంచకర్ల హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు భారీగా పాల్గొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని నాగబాబు పిలుపునిచ్చారు.

## గ్యాస్ ఉంది.. ఆందోళన వద్దు




**పుట్టపర్తి(అనంతపురం), నార్చి 15 క్రైమ్ కౌంటర్ న్యూస్):** గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు జిల్లాలో తగినన్ని అందుబాటులో ఉన్నాయని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా పౌర సరఫరాల శాఖ

2లో

## రాహుల్ గాంధీ పై అమిత్ షా ఆగ్రహం

**న్యూఢిల్లీ, మార్చి 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ప్రధాని మోదీని, బీజేపీని వ్యతిరేకించే క్రమంలో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దేశాన్ని అపఖ్యాతి పాలు చేస్తున్నారని కేంద్ర



హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. ఇటీవల రాహుల్ గాంధీ పార్లమెంట్ మెట్లపై నిలబడి టీ, పకోడీ తీసుకోవడంపై అమిత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్లమెంట్ అనేది చాలా పవిత్ర స్థలమని, అల్పాహారం ఎక్కడ తీసుకోవాలో కూడా రాహుల్‌కు తెలియదా అని ప్రశ్నించారు. రాహుల్ చర్యలను ఏ భారతీయుడూ సమర్థించడని అన్నారు ప్రస్తుతం అస్సాం పర్యటనలో ఉన్న హోంమంత్రి అమిత్ షా ఆ రాష్ట్ర వైద్యారోగ్య రంగానికి సంబంధించి రూ.2 వేల కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు చేశారు.

2లో

క్రైం కౌంటర్ గుంటూరు

# ఘనంగా మాన్యశ్రీ కాన్షీరామ్ 92 వ జయంతి

## బహుజన సంఘాల ఆధ్వర్యంలో





క్రైం కౌంటర్ న్యూస్ మాచర్ల.పులిమెల మాణిక్యం. పల్నాడు జిల్లా,మాచర్ల పట్టణంలోని బిసి నవ చైతన్య వేదిక సంఘ కార్యాలయం నందు ప్రముఖ భారత రాజకీయ బహుజన నాయకుడు సామాజిక సంస్కర్త,బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు మాన్యశ్రీ కాన్షీరామ్ 92వ జయంతి కార్యక్రమాన్ని బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.మొదటిగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ మరియు దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు

డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాధికారమే అన్ని సమస్యలకు పరిష్కారమని నమ్మిన వ్యక్తి,బహుజనులు స్వతంత్ర రాజకీయ శక్తిగా ఎదగాలని ఆకాంక్షించిన బహుజన నాయకుడు మాన్యశ్రీ కాన్షీరామ్ అని,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల కోసం వారిని రాజ్యాధికారం వైపు నడిపించడానికి ఆయన కృషి చేశాడని,ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లా లని,బహుజనులందరూ రాజ్యాధికారం కోసం ఉద్యమించాలనీ ఆయన అన్నారు.ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో కుమార్ మాయావతిని నాలుగు సార్లు ముఖ్యమంత్రి చేసిన ఘనత మాన్యశ్రీ కాన్షిరామ్ కే దక్కుతుందన్నారు.

దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కులాలందరినీ ఏకం చేసి చైతన్య పరసి రాజ్యాధికారం వైపు నడిపించిన నాయకుడు మాన్యశ్రీ కాంక్షిరామ్ అని అన్నారు.రోపార్ జిల్లాలో 15 మార్చి 1934 సంవత్సరంలో జన్మించారని 1948 ఏప్రిల్ 14న బహుజన సమాజ్ పార్టీని స్థాపించారన్నారు. ఏపీ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షులు గురజాల అప్పారావు మాట్లాడుతూ బహుజన సంఘాల నాయకులు అందరూ కలిసి కాన్షిరామ్ జయంతి కార్యక్రమాన్ని జరుపుకోవడం గర్వంగా ఉందన్నారు . బీసీ నవచైతన్య వేదిక పల్నాడు జిల్లా అధ్యక్షులు బొడ్డుపల్లి ఈశ్వరయ్య మాట్లాడుతూ ప్రతి బహుజనుడు మాన్యశ్రీ కాన్షీరాం లాగా నిస్వార్థంగా పనిచేసి బహుజన రాజ్యాధికారాన్ని సేజిక్కించుకోవాలన్నరు ఈకార్యక్రమంలో పాముల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# కరిముల్లా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు పాల్గొన్న తెదేపా నాయకులు





క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పెదకూరపాడుమండల మైనారిటీ తెలుగుదేశం పార్టీ నాయకులు తమ్మవరం గ్రామానికి చెందిన కరిముల్లా ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు జాన్ షైదా, గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, నియోజకవర్గ నాయకులు కంచేటి సాయి, పెదకూరపాడు మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు సౌమిత్ చౌదరి, బుచ్చయ్యపాలెం గ్రామానికి చెందిన నియోజకవర్గ యువ నాయకులు పరుచూరి నాని ఇంకా నియోజకవర్గంలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు .

# రైతన్నా మీ కోసం వారోత్సవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి- పల్నాడు కలెక్టర్.



క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట- ఈనెల 16వ తేదీ నుండి 25వ తేదీ వరకు "రైతన్నా మీకోసం"వారోత్సవాలు జరుతాయని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు.

జిల్లాలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో కార్యక్రమ నిర్వహణ ఉంటుందని అన్నారు. 16 వ తేదీ జిల్లా వ్యాప్తంగా 347 రైతు సేవా కేంద్రాల వద్ద రైతన్న మీకోసం గ్రామ సభలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రైతన్న మీకోసం గ్రామ సభలలో 2025-26 రబీ, 2026 ఖరీఫ్, 2026-27 రబీ సీజన్ ల పంట ప్రణాళికలపై రైతులతో చర్చించాలన్నారు.

రానున్న ఐదేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన పంచ సూత్రాల నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు,అగ్రిటెక్,ఫుడ్ ప్రాసెసింగ్,ప్రభుత్వ మద్దతు అనే ఐదు సూత్రాల ఆధారంగా పంట ప్రణాళిక తయారీలో అధికారులు,రైతులు భాగస్వాములు కావాలన్నారు.


రైతన్నా మీకోసం వారోత్సవాల నిర్వాహన జిల్లా వ్యాప్తంగా అన్ని రైతు సేవా కేంద్రాలలో జరగనున్నట్లు కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటన లో తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడానికి,రైతుల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికి 'రైతన్న మీకోసం' కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు.

ఈ కార్యక్రమం ద్వారా ఖరీఫ్ సీజన్ లో సాగు పద్ధతుల పై అవగాహన,పంటల ప్రణాళిక,ఆధునిక సాంకేతికత,మరియు రైతులకు అవసరమైన సూచనలపై అవగాహన కల్పిస్తారన్నారు.

వ్యవసాయ అభివృద్ధికి ఊతం ఇచ్చే పంచ సూత్రాలతోపాటు ఎల్నినో నేపథ్యంలో ప్రాంతాల వారిగా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సూచనలను ఇవ్వనున్నారని,ఈ కార్యక్రమంలో నేల, నీరును సంరక్షించే వివిధ ప్రకృతి వ్యవసాయ విధానాలపై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. జిల్లాలోని రైతులు ఈ కార్యక్రమంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఉత్తరాంధ్ర జిల్లాలకు అలర్ట్! రానున్న మూడు రోజుల్లో..



ఇంటర్నెట్ డెస్క్: ఉత్తరాంధ్ర జిల్లాల్లో రానున్న మూడు రోజుల్లో ఓవైపు ఎండలు, మరోవైపు మేఘావృతమైన ఆకాశంతో విభిన్న వాతావరణం నెలకొంటుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు అలర్ట్ జారీ అయ్యింది. నైరుతి దిశ నుంచి వీచే గాలుల ప్రభావంతో రేపు, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది.అల్లూరి, పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసేందుకు అవకాశం ఉంది. ఇక ఆకస్మిక వర్షాలతో పడే పిడుగుపాటు విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చెట్ల కింద నిలబడరాదని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.





క్రైమ్ కౌంటర్ న్యూస్ ప్రతినిధి శివాజీ వినుకొండ నియోజకవర్గం ఇన్చార్జి: శావల్యాపురం మండలంలోని పొట్లూరు జడ్పీహెచ్ఎస్ స్కూల్లో పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్లు పరీక్ష కిట్టు పంపిణీ చేసిన మరియు వాక్ ఫర్ జీసస్ మినిస్ట్రీస్ మరియు వైటీవీ అధినేత కే సువర్ణ బాబు పరీక్ష సిద్ధమవుతున్న పదో తరగతి విద్యార్థులకు పంపిణీ చేశాడు హైస్కూల్లో ఉపాధ్యాయులందరూ వాక్ఫర్ జీసస్ మినిస్ట్రీస్ అనేక మందికి సహాయపడుతూ గత నాలుగు సంవత్సరములుగా ఎంతోమందిని ఆదుకుంటున్న వాక్ పర్ జీసెస్ మినిస్ట్రీస్ ఇంకా బలంగా దేవుని దృష్టిలో ఎదగాలని అనేకమందికి సహాయం చేసే మంచి ఆరోగ్యం ఇవ్వాలని కొనియాడారు అలాగునే, వర్క్ ఫర్ జీసస్ మినిస్ట్రీస్ అధినేత విద్యార్థుల గురించి మూడు విషయాలు తెలియపరిచాడు ఒకటి తల్లిదండ్రుల కళ్ళల్లో ఆనందాన్ని చూడండి, రెండు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురండి, మూడు హై స్కూల్ కి మంచి పేరు తీసుకురండి అని తెలియపరిచాడు వాక్ పర్ జీసస్ మినిస్ట్రీ కి సహాయం చేసిన దాత వడితే మధు బాబు నాయక్ సీతారాంపురం తండా తను మాట్లాడుతూ, వారి కుటుంబాన్ని వారి పిల్లలను వారి పరిచర్యను దేవుడు దీవించి ఆశీర్వదించుగాకని ప్రార్థిస్తూ, పదో తరగతి విద్యార్థులు అందరూ మంచి మార్కులతో పాస్ అయ్యి స్కూలుకు మంచి పేరు తేవాలని తెలియపరిచాడు

# నందిగాం దాస్ కి అర్తిమల్ల రమేష్ ఆర్థిక సహాయం



క్రైంకౌంటర్ కోటేశ్వరరావు పెదకూరపాడు న్యూస్ : పదవి ఉన్నా లేకపోయినా అర్తిమల్ల రమేష్ కార్యకర్తలను కుటుంబంలా సూచికుంటారు . పెదకూరపాడు మండలంలోని తమ్మారం గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశం పార్టీ ఎస్సీ నాయకులు నందిగాం దాసు గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉండగా ఆదివారం వారి ఇంటికి వెళ్లి పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ పెదకూరపాడు మండల అధ్యక్షులు అర్తిమల్ల రమేష్ 5000 రూపాయల ఆర్థిక సహాయం కుటుంబ అవసరాలు నిమిత్తం అందించారు . తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు . కార్యక్రమంలో వడ్లమూడి అప్పారావు, బాజీ సలాం, కొండవీటి శీను, సుభాని, కేలం నాగేశ్వరరావు, సూరిబాబు, రెహమాన్, జోజి బాబు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ ముప్పును ఎదుర్కోవాలంటే




అమరావతి, మార్చి 15 క్రైమ్ కౌంటర్ న్యూస్): 'మనం డిజిటల్ యుగంలో ఉన్నాం. సైబర్ ముప్పును ఎదుర్కోక తప్పదు. అందుకు సైబర్ హైజిన్ తప్పనిసరి' అని సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ పేర్కొన్నారు. రాష్ట్రలో ని సీఐడీ అధికారులకు వీఐటీ-ఏపీ సహకారంతో 'సైబర్ హైజిన్-సైబర్ సెక్యూరిటీలో ఉత్తమ పద్ధతులు' పేరుతో మార్చి 10 నుంచి 14 వరకూ 5 రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. ఈ శిక్షణ ముగింపు సందర్భంగా శనివారం అయ్యన్నార్ మాట్లాడారు. 'దొంగలు ఇంట్లోకి చొరబడకుండా తాళం వేసిన ట్లు.. ప్రతి ఒక్కరూ మొబైల్, ల్యాప్‌టాప్, కంప్యూటర్‌కు బలమైన పాస్‌వర్డ్‌లు ఏర్పాటు చేసుకోవాలి. అనుమానాస్పద ఈ-మెయిల్స్ తెరిస్తే ఫిషింగ్ దాడులు జరగవచ్చు. గుర్తింపులేని యాప్‌లు, సాఫ్ట్‌వేర్ డౌన్‌లోడ్ చేస్తే డే టా దోపిడీ జరిగే ప్రమాదం ఉంది. ఎప్పటికప్పుడు సాఫ్ట్‌వేర్ అప్డేట్ చేసుకోవాలి. మొబైల్ ఫోన్లను తరచూ స్విచ్ఛాఫ్ చేసి వెంటనే ఆన్ చేసుకుంటే మంచిది. ప్రజలు నిరంతరం పాస్‌వర్డ్ అప్డేట్ చేసుకోవాలి. సైబర్ పోలీసులు ఎప్పటికప్పుడు దర్యాప్తులో మెళకువలు నేర్చుకోవాలి' అని సూచించారు. డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రతినిధి తేజా చింతలపాటి పలు కీలక సూచనలు చేశారు.

# ప్రజల మనిషికి దక్కిన గౌరవం

## టాప్ ర్యాంకులో స్థానం సాధించిన ఎమ్మెల్యే అరవింద బాబును ఘనంగా సత్కరించిన సుబ్బరాయ గుప్తా.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –** నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఎమ్మెల్యేల జాబితాలో 30వ ర్యాంకు,మరియు పల్నాడు జిల్లాలో 2వ ర్యాంకు సాధించిన సందర్భంగా పట్టణంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘనత సాధించినందుకు గాను నరసరావుపేట మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బరాయ గుప్తా ఎమ్మెల్యే అరవింద బాబును మర్యాదపూర్వకంగా కలిసి,శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సుబ్బరాయ గుప్తా మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తూ,ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుంటున్న డాక్టర్ అరవింద బాబుకు ఈ గుర్తింపు రావడం సంతోషకరమని కొనియాడారు.జిల్లా స్థాయిలో 2వ ర్యాంకు సాధించడం నరసరావుపేట నియోజకవర్గానికి గర్వకారణమని, రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పుట్టా మహేశ్ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి: సీపీఎం



**మార్చి 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** మొయినాబాద్ డ్రగ్స్ వ్యవహారంలో పట్టుబడిన ఏలూరు ఎంపీ పుట్టా మహేశ్ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని సీపీఎం ఓ ప్రకటన విడుదల చేసింది. పుట్టా మహేశ్‌ను పార్లమెంట్ సభ్యత్వానికి అనర్హుడిగా ప్రకటించాలని సీపీఎం నేత శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మహేశ్‌పై చర్యలు తీసుకుని డ్రగ్స్ నివారణలో తమ చిత్తశుద్ధిని తెలుగుదేశం పార్టీ నిరూపించుకోవాలని సూచించారు బాధ్యతాయుత పదవిలో ఉన్న పుట్టా మహేశ్ డ్రగ్స్ పార్టీలో పాల్గొని తన హోదాను దుర్వినియోగం చేశాడని, తక్షణమే అతడి పార్లమెంటరీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఓ ఎంపీ పట్టుబడడం ద్వారా రాజకీయ నాయకులకు, డ్రగ్స్ మాఫియాకు ఉన్న బంధం మరోసారి బహిర్గతమైందన్నారురాజకీయ నాయకుల మద్దతు లేకుండా డ్రగ్స్ వ్యాపారం విస్తరణ జరగడం లేదని, ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీల్లో ఉన్న డ్రగ్స్ వ్యాపారులను, మద్దతు దారులను రాజకీయాల నుంచి బహిష్కరించి తమ నిబద్ధతను రుజువు చేసుకోవాలని శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# జల్లేరు జలాశయంలో మునిగి ఇద్దరు యువకుల మృతి

**ఏలూరు, మార్చి 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బుట్టాయగూడెం మండలం దొరమామిడిలోని జల్లేరు జలాశయంలో మునిగి ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోయారు. దేవరపల్లి మండలం యాదవోలుకి చెందిన 35 ఏళ్ల తుమ్మల నాగరాజు, 30 ఏళ్ల తుమ్మల రమణ ఈత కొట్టడానికి జల్లేరు జలాశయానికి వెళ్లారు. ఈత కొడుతుండగా ఇద్దరూ నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. పోలీసులు జలాశయం నుంచి రెండు శవాలను వెలికి తీశారు

గతంలోనూ.. గత ఏడాది ఇదే నెలలో పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడేనికి చెందిన షేక్ అన్వర్, ఫర్విన్ దంపతుల కుమారులు సిద్దిక్ (11), అబ్దుల్ మజీద్ (7) జలాశయంలో దిగి ఆడుకుంటూ ప్రమాదవశాత్తూ మునిగి చనిపోయారు. పోలీసులకు సమాచారం అందడంతో ఈతగాళ్లతో గాలించారు. చిన్నారుల మృతదేహాలను బయటకు తీశారు.



# బాబోయ్ పెద్దపులి... 16 రోజులుగా గ్రామాల్లో సంచారం




**కాకినాడ జిల్లా, మార్చి 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** కాకినాడ జిల్లాలోని ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలో పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. గత 16 రోజులుగా పలు గ్రామాల్లో సంచరిస్తూ ప్రజల్లో భయందోళనలు సృష్టిస్తున్న ఈ పులి ప్రస్తుతం శంఖవరం మండలంలోని ఉరకొండ పరిసరాల్లో కనిపించినట్లు సమాచారం. అటవీశాఖ అధికారులు పులిని పట్టుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేసినప్పటికీ ఇప్పటి వరకు అవి ఫలించలేదు. ఈ పరిస్థితి అధికారులకు పెను సవాల్‌గా మారింది. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అటవీశాఖ, రెవెన్యూ, పోలీస్ శాఖలు సంయుక్తంగా పర్యవేక్షణ చేపట్టి పరిస్థితిని సమీక్షిస్తున్నాయి. 16 రోజులుగా ఆందోళన..

16 రోజులుగా ఈ పెద్దపులి పలు గ్రామాల్లో సంచరిస్తోంది. మొదట అడవులకు సమీపంలోని గ్రామాల్లో కనిపించిన పులి, క్రమంగా మానవ నివాసాల దగ్గరకు రావడం ప్రజల్లో భయాందోళనలకు కారణమైంది. గ్రామస్థులు రాత్రి సమయంలో బయటకు వెళ్లడానికి కూడా భయపడుతున్నారు. కొంతమంది రైతులు తమ వ్యవసాయ పనులను వాయిదా వేసుకున్నారు. పశువులను బయట మేపేందుకు కూడా భయపడుతున్న పరిస్థితి ఏర్పడింది. అటవీశాఖ అధికారులు మొదటి రోజు నుంచే పులిని గుర్తించేందుకు, దాని కదలికలను గుర్తించేందుకు ప్రయత్నాలు చేశారు. పులి అడుగుల ముద్రలు, కెమెరా ట్రాప్‌లు, స్థానికుల సమాచారం ఆధారంగా దాని సంచారాన్ని గమనిస్తున్నారు. అయినప్పటికీ పులి అధికారుల నుంచి తప్పించుకుంటోంది.

ఉరకొండ ప్రాంతంలో పులి సంచారం..

ప్రస్తుతం ఈ పులి శంఖవరం మండలంలోని ఉరకొండ ప్రాంతంలో తిరుగుతున్నట్లు సమాచారం. ఇది అడవులతో కూడిన కొండ ప్రాంతం కావడంతో పులికి దాక్కునేందుకు అనుకూలంగా ఉంది. అదే సమయంలో ఈ ప్రాంతానికి సమీపంలో పలు ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు ఉండటం అధికారులను మరింత అప్రమత్తం చేసింది. ఉరకొండ సమీపంలో తహసీల్దార్, ఎంపీడీవో, ఆర్టీవో, ఐసీడీఎస్, ఎంజీఎన్ఆర్ఈజీఎస్, విద్యుత్ శాఖ కార్యాలయాల వంటి ప్రభుత్వ విభాగాలు ఉన్నాయి. అదేవిధంగా ఎస్సీ బాలుర హాస్టల్, కస్తూర్బా పాఠశాల, కళాశాలలు కూడా ఈ ప్రాంతంలో ఉన్నాయి. అందువల్ల విద్యార్థులు, ఉద్యోగుల భద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టారు.

అధికారుల ప్రయత్నాలు..

పులిని సురక్షితంగా పట్టుకునేందుకు అటవీశాఖ అధికారులు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ట్రాంక్విలైజర్ గన్స్‌తో కూడిన సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. పులి తరచూ సంచరిస్తున్న ప్రాంతాల్లో కెమెరా ట్రాప్‌లు ఏర్పాటు చేశారు. పులి అడుగుల జాడలను పరిశీలిస్తూ దాని కదలికలను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాగే పులిని పట్టుకునేందుకు బోన్లు కూడా ఏర్పాటు చేస్తున్నారు. అయితే పులి చాకచక్యంగా ఉండటంతో ఇప్పటి వరకు ఆ ప్రయత్నాలు ఫలించలేదు. కొన్నిసార్లు పులి కనిపించినట్లు సమాచారం వచ్చిన వెంటనే అధికారులు అక్కడికి చేరుకునే సరికి అది మరో ప్రాంతానికి వెళ్లిపోతుంది.

రౌతులపూడి మండలంలోకి వెళ్లే అవకాశం..

ప్రస్తుతం పులి ఉన్న ప్రాంతాన్ని పరిశీలించిన అధికారులు, అది రౌతులపూడి మండలంలోకి వెళ్లే అవకాశం ఉందా అనే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. ఉరకొండ నుంచి ఆ ప్రాంతానికి వెళ్లే అడవి మార్గాలు ఉన్నందున అటువైపు కూడా దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో రౌతులపూడి మండలంలోని గ్రామాల్లో కూడా అప్రమత్తత చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగం సూచించింది. గ్రామాల్లో మైకుల్లో ప్రకటనలు చేయిస్తూ ప్రజలను జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

అన్నవరం పరిసరాలకు వెళ్లే అవకాశం..

అటవీశాఖ అధికారులు మరో ముఖ్యమైన అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. పులి అడవుల వైపు కదలుతూ అన్నవరం దేవస్థానం పరిసరాలకు వెళ్లే అవకాశం ఉందా అనే దానిపై అధ్యయనం చేస్తున్నారు. ముఖ్యంగా పంపా రిజర్వాయర్ ప్రాంతం లేదా వజ్రకూటం కొండల వైపు పులి వెళ్లే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రాంతాలు అడవులతో నిండిన ప్రాంతాలు కావడంతో పులికి సహజ వాతావరణం లభించే అవకాశం ఉంది. అందువల్ల ఆ దిశగా కదలికలు ఉంటాయా అని అధికారులు జాగ్రత్తగా గమనిస్తున్నారు.

సంయుక్త పర్యవేక్షణ..

ప్రస్తుతం అటవీశాఖ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు కలిసి సంయుక్తంగా పర్యవేక్షిస్తున్నారు. గ్రామాల్లో గస్తీ బృందాలను ఏర్పాటు చేసి పరిస్థితిని గమనిస్తున్నారు. పులి కనిపించిన వెంటనే సమాచారం ఇవ్వాలని గ్రామస్థులకు సూచించారు. ప్రజలు ఒంటరిగా అడవుల దగ్గరకు వెళ్లకూడదని, రాత్రి సమయంలో బయట తిరగకుండా ఉండాలని అధికారులు హెచ్చరించారు. పశువులను కూడా రాత్రి సమయంలో సురక్షితమైన ప్రదేశాల్లో కట్టేయాలని సూచించారు.

ప్రజల్లో భయం .. అధికారులు భరోసా..

పులి సంచారం కారణంగా ప్రజల్లో భయం పెరిగింది. ముఖ్యంగా చిన్నపిల్లలు ఉన్న కుటుంబాలు ఆందోళన చెందుతున్నాయి. అయితే అధికారులు ప్రజలకు భరోసా ఇస్తూ పులిని సురక్షితంగా పట్టుకునేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. పులిని పట్టుకునేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. ట్రాంక్విలైజర్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని, సరైన అవకాశం వచ్చిన వెంటనే పులిని మత్తుమందు ఇచ్చి పట్టుకునే ప్రయత్నం చేస్తామని వెల్లడించారు.

అప్రమత్తంగా ఉండాలని సూచనలు..

శంఖవరం, రౌతులపూడి మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. పులి కనిపించినా లేదా దాని జాడలు గమనించినా వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అడవుల దగ్గరకు వెళ్లేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# నరసరావుపేట యార్డ్ ను పరిశీలించిన ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు.



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట –** పట్టణం లోని మార్కెట్ యార్డులో నిర్వహించబడుతున్న పశువుల సంతను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు సందర్శించి పరిశీలించారు. సంతలో జరుగుతున్న పశువుల కొనుగోలు–అమ్మకాలకు సంబంధించిన సౌకర్యాలు వంటి అంశాలను ఆయన పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించారు.


ఈ సందర్భంగా యార్డ్ చైర్మన్ పూనాటి శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ కాసా ఆంజనేయులు పశువుల సంత అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలను ఎమ్మెల్యే అభినందించారు. రైతులకు మరింత సౌకర్యాలు కల్పించి సంతను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో వారు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు.రైతులకు మరింత మేలు జరిగే విధంగా పశువుల సంతను అభివృద్ధి చేయడానికి తాను కూడా పూర్తిస్థాయిలో సహకరిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. సంతలో మౌలిక వసతులు మెరుగుపరచడం, పశువుల కొనుగోలు–అమ్మకాల ప్రక్రియను సులభతరం చేయడం,రైతులకు అవసరమైన సదుపాయాలు కల్పించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.అలాగే ఈ పశువుల సంత అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా పూర్తి సహకారం అందించి అభివృద్ధి పనులకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని ఆయన అన్నారు.

కూటమి ప్రభుత్వ సహకారంతో నరసరావుపేట పశువుల సంతను మరింత అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రైతులకు మేలు చేయుట కొరకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.

రైతులు అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో యార్డ్ సిబ్బంది,పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూడాలకు స్టైపెండ్ ఇవ్వని.. మెడికల్ కాలేజీలకు రూ.కోటి ఫైన్

**అమరావతి, మార్చి 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఎంబీబీఎస్ ఇంటర్న్స్, పోస్ట్ గ్రాడ్యుయేట్ రెసిడెంట్ డాక్టర్లకు స్టైపెండ్ చెల్లింపులో నిర్లక్ష్యం వహించిన మెడికల్ కాలేజీలపై జాతీయ వైద్య కమిషన్(ఎన్ఎంసీ) కొరడా ఝుళిపించింది. నిబంధనలు ఉల్లంఘించిన వివిధ రాష్ట్రాల్లోని ఏడు మెడికల్ కాలేజీలపై రూ.కోటి చొప్పున మొత్తం రూ. 7 కోట్ల జరిమానా విధించింది. ఈ మేరకు ఎన్ఎంసీ కార్యదర్శి డాక్టర్ రాఘవ్ లాంగర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశా రు. స్టైపెండ్ వివరాలను మెడికల్ కాలేజీలు తమ అధికారిక వెబ్‌సైట్లలో పొందుపరచాలని, పారదర్శకత పాటించాలని గతేడాది జూలైలో ఎన్ఎంసీ ఆదేశించింది. ఇందుకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పులను ఉటంకిస్తూ పదే పదే హెచ్చరించింది. అయినా డేటా సమర్పించని కాలేజీలపై జరిమానా విధిస్తూ చర్యలు తీసుకుంది. ఈ జాబితాలో ఏపీలోని ఒంగోలు ప్రభుత్వ వైద్య కళాశాల(రిమ్స్) కూడా ఉంది. దీంతోపాటు బెంగళూరులోని ఆకాశ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, దుమ్కా మెడికల్ కాలేజీ (ఝార్ఖం డ్), బార్మర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ(రాజస్థాన్), ఆర్‌కేడీఎఫ్ మెడికల్ కాలేజీ(భోపాల్), ప్రసాద్ ఇన్‌స్టిట్యూట్ (లఖ్‌నవ్), పండిట్ బీడీ శర్మ, పీజీ ఇన్‌స్టిట్యూట్ (రోహ్‌తక్)కు ఈ జరిమానా పడింది. కాగా, కేవలం జరిమానాతోనే సరిపెట్టబోమని, కఠిన చర్యలు ఉంటాయని ఎన్ఎంసీ స్పష్టం చేసిం ది. సదరు కాలేజీల్లో అడ్మిషన్లపై ఆంక్షలు విధించడం, అనుమతులు రద్దు చేయడం వంటి చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.



క్రైమ్ కౌంటర్ ప్రకాశం

సోమవారం 16 మార్చి 2026

## సీసీ కెమెరాలును ఏర్పాటు చేసుకోవాలి..



**క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,**జిల్లా ఎస్పీ ఆదేశముల మేరకు డిఎస్పి సూచనల మేరకు సర్కిల్ సిఐ అన్వర్ భాష మండలంలోని పలుకూరు గ్రామం లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన కలుగు ప్రయోజనాలు వాటి వలన ఏదైనా నేరం జరిగితే సదరు నేరమును కనుగొనుటలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను వివరించారు. దొంగతనం వంటి నేరములు చేయు వ్యక్తులు సీసీ కెమెరాలు ఉండటం వలన నేరమున చేయుటకు వెనకడుగు వేస్తారనీ చెప్పారు. నేరములను నివారించుటలో సీసీ కెమెరాలు ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమం ప్రజలకు తెలియ జేశారు .అంతేకాకుండా డ్రగ్స్ గంజాయి వంటి మాదకద్రవ్యాలు వాడకం వలన కలుగు దుష్ప్రభావాలను తెలియజేసికూడా పేకాట కోడి పందెములు వంటివి నిర్వహించకూడదు అని తెలియజేసి ట్రాఫిక్ రూల్స్ పాటించవలసిందిగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఏ బాలకృష్ణ క పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొనారు


## బాజి చౌదరి ఆద్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం.




**క్రైమ్ కౌంటర్ :నకరికల్లు–** మండలంలోని కుంకలగుంట గ్రామంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజి చౌదరి ఆధ్వర్యంలో శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో "మసకబారిన చూపుకు ముగింపు పలుకుదాం" అనే సంకల్పంతో నిర్వహించిన మొదటిసారి ఉచిత కంటి శుక్లముల వైద్యశిబిరం విజయవంతం అయింది టిడిపి రాష్ట్ర కార్యదర్శి కనుమూరి బాజి చౌదరి ప్రారంభించిన ఈ వైద్య శిభిరం కార్యక్రమంలో కుంకులగుంట గ్రామ ప్రజలు మరియు పరిసర ప్రాంత ప్రజలు అనేక మంది ఈ వైద్య శిభిరంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి చూపు మసకబారడం , కంటి శుక్లముల సమస్యలు లేకుండా చేయడవే లక్ష్యంగా ఈ శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.సర్వేంద్రియానం నయనం ప్రధానమని అందువలన ఎవ్వరికైనా ఎలాంటి కంటి చూపు సమస్య ఉన్నా ఉచితంగా వైద్యం చేయిస్తానని బాజి చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు సాగి శ్రీనివాసరావు, గార్లపాటి వెంకటేశ్వర్లు,కొల్లి హరిప్రసాద్,తాండ్ర వెంగళరావు, కనుమూరి రాజేంద్ర,ఆసా పూర్ణ,కొండవర్థి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లకు విశేష స్పందన

**అమరావతి, మార్చి 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన లోక్ అదాలత్‌లకు విశేష స్పందన లభించింది. శనివారం ఒక్కరోజే 2,95,182 కేసులు పరిష్కారం అయ్యాయి. మొత్తం రూ. 87.35 కోట్ల పరిహారం అందజేశారు. జాతీయ న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఏపీ హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, ఏపీ న్యాయసేవాధికార సంస్థ కార్యనిర్వహణ అధ్యక్షులు జస్టిస్ సి. హెచ్.మానవేంద్రనాథ్‌రాయ్, హైకోర్టు న్యాయసేవల కమిటీ అధ్యక్షులు జస్టిస్ ఎన్.రవినాథ్ తిల్హారి మార్గదర్శకంలో శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దిగువ న్యాయస్థానాలో 400 లోక్ అదాలత్ బెంచ్‌లు నిర్వహించారు. ఇరువర్గాల ఆమోదంతో రాజీకి అవకాశం ఉన్న కేసులను పరిష్కరించారు. ఏపీ హైకోర్టు న్యాయసేవల కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర హైకోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన లోక్ అదాలత్‌లో న్యాయమూర్తులు జస్టిస్ కుంచెం మహేశ్వరరావు, జస్టిస్ వై.లక్ష్మణరావు పాల్గొన్నారు. పెండింగ్‌లో ఉన్న158 కేసులు పరిష్కరించి, రూ. 3.36 కోట్ల పరిహారం అందజేశారు. అదేవిధంగా విశాఖపట్టణం రుణాల రికవరీ ట్రైబ్యునల్ (డీఆర్టీ) విశాఖపట్టణంలో ఏర్పాటు చేసిన బెంచ్‌లో 21 కేసులు పరిష్కరించి, రూ. 21.15 కోట్లు పరిహారం చెల్లించుటకు అవార్డులు జారీ చేశారు.






**ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి,**పదవ తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామనిజిల్లా విద్యాధికారి సి.వి.రేణుక అన్నారు. విద్యాశాఖ అదనపు సంచాలకులు, జిల్లా పరిశీలకులు ఏ.సుబ్బారెడ్డి, పరీక్షల నిర్వహణ విభాగ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావులతో కలిసి సంతపేటలోని డి.ఆర్.ఆర్.ఎం. ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వీటికి సంబంధించిన వివరాలను వెల్లడించారు.ఈనెల 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు రెగ్యులర్ విభాగ పరీక్షలు, 16వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షలు నిర్వహించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందించినట్లు చెప్పారు.హారెగ్యులర్ పబ్లిక్ పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు, ఓపెన్ స్కూల్ పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు ఉంటాయని తెలిపారు. ఇవి విద్యాపరమైన పరీక్షలు కాబట్టి 30 నిమిషాలు ఆలస్యమైనా కేంద్రంలోకి విద్యార్థులను అనుమతిస్తామన్నారు. ఉమ్మడి జిల్లాలో పరీక్ష కేంద్రాల్లో విద్యుత్, త్రాగునీరు, వైద్య శిబిరాలు, పారిశుద్ధ్య నిర్వహణ వంటి మౌలిక వసతులు కల్పించామన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కోసం తగిన రవాణా సౌకర్యం కల్పించామని, ఆర్టీసీ బస్సులలో వెళ్లే విద్యార్థులు హాల్ టికెట్ చూపిస్తే ఉచితంగా ప్రయాణించే సౌలభ్యం ఉందన్నారు. హాల్ టికెట్ పై ఉన్న క్యూఆర్ కోడ్ ద్వారా పరీక్ష కేంద్రాన్ని గుర్తించవచ్చు అన్నారు. పరీక్ష కేంద్రాలకు సమీపంలో జిరాక్స్ సెంటర్ లను మూసివేయిస్తామని, పోలీసుల ద్వారా అవసరమైన బందోబస్తు కల్పించేలా చర్యలు తీసుకున్నామన్నారు.

పరీక్షల నిర్వహణ ఇలా...ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రెగ్యులర్ పబ్లిక్ పరీక్షలకు మొత్తం 28,632 మంది విద్యార్థులు హాజరవుతారు. వీరిలో రెగ్యులర్ విభాగంలో 14,289 మంది బాలురు, 14,312 మంది బాలికలు ఉన్నారు. ప్రైవేట్ విభాగంలో 21 మంది బాలురు, పదిమంది బాలికలు ఉన్నారు.

ఓపెన్ స్కూల్ సొసైటీ నుంచి రెగ్యులర్ మరియు ఒకసారి ఫెయిల్ అయిన వారు 1144 మంది ఉన్నారు. వీరిలో 823 మంది బాలురు, 321 మంది బాలికలు పరీక్షలు రాస్తారు. ఎస్.ఎస్.సి. పబ్లిక్ పరీక్షల కోసం 165 సెంటర్లను, ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల కోసం 14 సెంటర్లను ప్రభుత్వం కేటాయించింది. పబ్లిక్ పరీక్షలు ముగిశాక ఒంగోలులోని డిఆర్ఆర్ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏప్రిల్ నాలుగవ తేదీ నుంచి 13వ తేదీ వరకు స్పాట్ వాల్యుయేషన్ ఉంటుంది.

## క్యూలో నిలబడే పనిలేదు, వాట్సాప్ నుంచే హాస్పిటల్ ఓపీ రిజిస్ట్రేషన్లు




ఏపీ ప్రభుత్వం పేదలకు మరో తీపి కబురు చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వ పౌర సహాయక సేవ వ్యవస్థ 'మన మిత్ర' వాట్సాప్ నంబర్ 9552300009 ద్వారా ఇక నుంచి ఆరోగ్య సేవలు కూడా పొందవచ్చు. ఈ నంబర్‌కు వాట్సప్‌లో 'ఝఱ' అని మెసేజ్ చేస్తే చాలు.. పొందాల్సిన ఆరోగ్య సేవల మెనూ డిస్‌ప్లే అవుతుంది. అందులో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ అపాయింట్‌మెంట్ సేవలు (ఓఆర్ఎస్)ను ఎంచుకుంటే.. సంబంధిత జిల్లా, ఆసుపత్రి, విభాగం, తదితర ఆప్షన్లు కన్పిస్తాయి. ఆధార్‌తో అనుసంధానమైన ఫోన్ నంబర్ నమోదు చేయగానే ఓటీపీ వస్తుంది. దాని ద్వారా లాగిన్ కావాల్సి ఉంటుంది. ఆ తర్వాత మీ పూర్తి పేరు, పుట్టిన తేదీ, ఈ–మెయిల్, అడ్రస్, పిన్ కోడ్, జిల్లా, రాష్ట్రం తదితర వివరాలు సమర్పించాలి. ఈ ప్రక్రియ తర్వాత టోకెన్ నంబర్ జనరేట్ అవుతుంది. చివరి నాలుగు నంబర్లు నమోదు చేస్తే.. హాస్పిటల్‌లో అపాయింట్‌మెంట్ బుక్ అవుతుంది. దాని ఆధారంగా కేటాయించిన సమయంలో హాస్పిటల్ వెళ్లి వైద్యసేవలు పొందొచ్చు. ఇప్పుడున్న పద్ధతిలో రోగి లేదా రోగి బంధువు ఆసుపత్రికి వెళ్లి ఓపీ టోకెన్ కోసం వరుసలో నిల్చోవాలి. డాక్టర్లను సంప్రదించాక మందుల కోసం మరోసారి క్యూలైన్‌లో నిల్చోవాలి. పైగా వెళ్లిన రోజు ఆ స్పెషలిస్ట్ డాక్టర్ అందుబాటు, మందుల లభ్యతపై సరైన సమాచారం లేకపోతే హాస్పిటల్ వెళ్లినా, పని కావటం లేదు. ఈ విధానం ద్వారా ఆ సమస్యలకు చెక్ పడనుంది. మన మిత్ర వాట్సప్‌లో ఆరోగ్య కార్డు సేవలు అనే ఆప్షన్ ఎంచుకుంటే.. అందులో ఎన్టీఆర్ వైద్య సేవా ఆరోగ్య కార్డుకు సంబంధించిన సేవలు కనిపిస్తాయి. ఎన్టీఆర్ వైద్య సేవా కార్డు అప్‌డేషన్, ఎన్టీఆర్ వైద్యసేవ కార్డు స్టేటస్ తెలుసుకోవచ్చు. అప్‌డేషన్ కోసం ఫిర్యాదు నమోదు చేసి, అవసరమైన పత్రాలు అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. జిల్లాలో ఎన్టీఆర్ వైద్య సేవ కింద చికిత్స అందిస్తున్న హాస్పిటల్స్, ఆరోగ్య సేవల వివరాలు సులువుగా తెలుసుకోవచ్చు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ కింద ప్రజల ఆరోగ్య రికార్డులను డిజిటల్‌గా భద్రపరిచే ప్రక్రియను తాజాగా చంద్రబాబు ప్రభుత్వం ప్రారంభించింది. 'నో యువర్ ఆభా' ఆప్షన్ ఎంచుకుని, మొబైల్, ఆధార్ నంబర్లు నమోదు చేయగానే ఫోన్‌కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ నమోదుచేసి లాగిన్ కాగానే.. రోగి పేరు, వయసు, ఆభా సంఖ్య, అడ్రస్ ప్రత్యక్షమవుతాయి. ఏ హాస్పిటల్ నుంచైనా, ఎక్కడి నుంచైనా ఆరోగ్య సేవలు పొందాలనుకునేవారు 14 అంకెల ఆభా సంఖ్యను పొందే వీలును కల్పించారు.

## మున్నేరులో బంగారం అన్వేషణ



**పెనుగంచిప్రోలు రూరల్ మార్చి 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** వ్యర్థాలను పారబోసిన చోటే బంగారాన్ని వెలికి తీస్తున్నారు చిత్తూరు జిల్లా సంచారజీవులు. జీవనంలో భాగంగా పెనుగంచిప్రోలు వచ్చినవారు స్థానికంగా ఉన్న మున్నేరులో బంగారం సేకరణ చేస్తున్నారు. మట్టి, ఇసుకను తవ్వి జల్లెడ పట్టి అందులో నుంచి సూక్ష్మంగా ఉన్న బంగారు రేణువులను సేకరిస్తున్నారు.

ఎలా చేస్తున్నారంటే...

బతుకుదెరువులో భాగంగా ప్రతి ఏడాది కొందరు సంచార జీవులు పెనుగంచిప్రోలుకు వస్తుంటారు.. అలా వచ్చిన వారిలో చిత్తూరు జిల్లాకు చెందిన కొన్ని కుటుంబాల వారు మున్నేరులో బంగారం వేట సాగిస్తున్నారు. వీరంతా తిరుపతమ్మ దేవాలయం సమీపంలోని మున్నేరులో తాత్కాలిక గుడారాలు ఏర్పాటు చేసుకొని నివాసం ఉంటున్నారు. వీరు ఉదయం లేచింది మొదలు సాయంత్రం వరకు ఏటిలో పలుచోట్ల తవ్వకాలు చేస్తూ బంగారాన్ని సేకరిస్తున్నారు.

తవ్వకాలు ఎక్కడెక్కడ చేస్తున్నారంటే.. గతంలో పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను ఏటిలో పడేసేవారు. అలా పడేసిన చెత్త ఏటి ఇసుక పొరలో కలిసిపోయేది. అలా కలిసిన ప్రదేశంలో వీరు చేస్తున్న తవ్వకాలతో చిన్నపాటి బంగారు వస్తువులు సూక్ష్మ రేణువులుగా, ముక్కలుగా లభ్యమవుతున్నాయి. మొదట మట్టి, ఇసుకను సేకరించి దానిని నీటిలో కలిసి జల్లెడ పట్టగా చిన్నపాటి బంగారు రేణువులు లభ్యమవుతున్నాయి. ఇలా సేకరించిన బంగారాన్ని చిత్తూరు ప్రాంతానికి తీసుకుపోయి విక్రయించుకుంటున్నారు. వారానికి రూ 4 నుంచి 5 వేల ఆదాయం..వారం మొత్తం కష్టపడగా కొంతమేర బంగారం లభిస్తోందని, దానిని చిత్తూరు జిల్లాకు చెందిన కొందరు వ్యాపారులకు విక్రయిస్తామని తంబిరాజు, విజయ తెలిపారు. తమ జాతికి చెందిన వారందరు ఇదేవిధంగా రాష్ట్రంలోని పలుచోట్ల ఏటి పాయల్లో బంగారం కోసం వేట సాగిస్తూ జీవనం చేస్తున్నట్లు చెబుతున్నారు.

## చంద్రబాబుపై రాళ్ల దాడి కేసులో.. నలుగురు నిందితుల బెయిల్ రద్దు

లొంగిపోవాలని హైకోర్టు ఆదేశం

వైసీపీ ఎమ్మెల్సీ మొండితోక తదితరులకు షరతులతో ముందస్తు బెయిల్ మంజూరు

ఉల్లంఘిస్తే రక్షణ ఉండదు: న్యాయమూర్తి




**అమరావతి, మార్చి 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** సీఎం చంద్రబాబు ప్రతిపక్ష నేతగా ఉండగా కాన్వాయ్‌పై రాళ్ల దాడి చేసి ఆయన్ను అంతమొందించేందుకు కుట్ర పన్నారనే ఆరోపణలతో నమోదైన కేసులో మొదటి నలుగురు నిందితులకు హైకోర్టు గట్టి షా కిచ్చింది. పోలీసులు పెట్టిన హత్యాయత్నం, తదితర తీవ్రమైన సెక్షన్లు వారికి వర్తించవంటూ సొం త పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేస్తూ నందిగామ కోర్టు 2024 నవంబరు 23న ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. తమ తీర్పు ప్రతి అందిన వా రం రోజుల్లో సంబంధిత మేజిస్ట్రేట్ ముందు లొంగిపోవాలని నిందితులు కన్నెగంటి సజ్జనరావు, బెజవాడ కార్తీక్, పరిమి కిశోర్, ఎం.శ్రీనివాసరావులను ఆదేశించింది. ఇదే కేసులో వైసీపీ ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, ఆయన సోదరుడు మొండితో క జగన్మోహనరావు, మరికొందరు నిందితులకు షరతులతో కూడిన ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ వెంకటజ్యోతిర్మయి శుక్రవారం ఉత్తర్వులు ఇచ్చారు. చంద్రబాబు ప్రతిపక్ష నేతగా ఉండగా 'బాదుడే బాదుడు' కార్యక్రమంలో భాగంగా కృష్ణా జిల్లా నందిగామలో పర్యటించారు. ఈ సందర్భంగా జరిగిన రాళ్లదాడి లో ఆయన ప్రధాన భద్రతాధికారి మధుసూధనరా వు గాయపడ్డారు. భద్రతాధికారి ఫిర్యాదు ఆధారం గా నందిగామ పోలీసులు.. నిందితులెవరో పేర్కొనకుండా ఐపీసీ సెక్షన్ 324 కింద 2022 నవంబరు 5న కేసు నమోదు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి ఘటనపై లోతైన దర్యాప్తు చేశారు. చంద్రబాబును అంతమొందించాలనే ప్రణాళికతోనే దాడికి పాల్పడ్డారని తేలడంతో ఐపీసీ 307(హ త్యాయత్నం), 120బీ(నేరపూరితకుట్ర) తదితర సెక్షన్లు చేర్చారు. మొదటి నలుగురు నిందితులను అరెస్టు చేసి 2024, నవంబరు 23న నందిగామ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. అయితే ఈ సెక్షన్లు వారికి వర్తించవన్న న్యాయాధికారి బెయి ల్ మంజూరు చేశారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ నందిగామ సీఐ గత ఏడాది నవంబరులో హైకోర్టులో పిటిషన్ వేశారు. పోలీసుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ మెండ లక్ష్మీనారాయణ వాదన లు వినిపించారు. కాగా, ఇదే కేసులో ముందస్తు బెయిల్ పొందిన వారికి కోర్టు పలు షరతులు విధించింది. పాస్‌పోర్టును దర్యాప్తు అధికారికి స్వాధీనపరచాలని.. చార్జిషీటు దాఖలు చేసేవరకు ప్రతి ఆదివారం ఉదయం10–సాయంత్రం 6 వరకు ఐవో ముందు హాజరుకావాలని ఆదేశించింది.

# కృత్రిమ కొరత సృష్టిస్తున్న గ్యాస్ ఏజెన్సీలు

**క్యూ కడుతున్న వినియోగదారులు**
**రూ. 935 డొమెస్టిక్ సిలిండర్‌కు రూ.1,100 వసూలు**
**బ్లాక్‌లో అయితే రూ.2 వేలు చెల్లించాల్సిందే..**
**పేద, మధ్యతరగతి కుటుంబాల నిలువు దోపిడీ**
**ప్రత్యేక అధికారి పర్యవేక్షణ లేనట్టే..**
**ఓటీపీ అడిగి మోసంచేశారు**
**కృత్రిమ కొరత సృష్టిస్తున్న గ్యాస్ ఏజెన్సీలు**
**ఏజెన్సీల వద్ద క్యూ కడుతున్న వినియోగదారులు**
**రూ.935 డొమెస్టిక్ సిలిండర్కు రూ.1100 వసూలు**
**బ్లాక్ లో అయితే రూ.2 వేలు చెల్లించాల్సిందే..**
**నిలువు దోపిడీకి గురవుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలు**
**ఏజెన్సీకి ఒక ప్రత్యేక అధికారి పర్యవేక్షణ.. కాగితాలకే పరిమితం**



**మార్చి 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** జిల్లాలోని వినియోగదారులకు ఐవోసీఎల్, బీపీసీఎల్ హెచ్‌పీసీఎల్ కంపెనీలకు చెందిన 56 ఏజెన్సీల నుంచి వంట గ్యాస్ సరఫరా అవుతోంది. కమర్షియల్ సిలిండర్ సరఫరా నిలిపివేసిన తర్వాత డొమెస్టిక్ సిలిండర్‌కు కొరత లేకుండా పోయింది. సాధారణ రోజుల్లో రోజుకు సగటున 14,979 ఎల్‌పీజీ సరఫరా ఉంటుంది. యుద్ధం నేపథ్యంలో సృష్టించి గందరగోళ వాతా వరణంలో బుకింగ్స్ కాస్త ఎక్కువయాయి. గడిచిన నాలుగు రోజుల్లో 94, 417 బుక్సింగ్స్ జరిగాయి.

రోజుకు సగటు 24 వేల బుకింగ్స్ వస్తుండగా, ఆ సంఖ్యకు కాస్త అటుఇటుగా ఏజెన్సీలకు కంపెనీలు సిలిండర్స్ సరఫరా చేస్తున్నాయి. ఈ నెల 13వ తేదీన 18,627 సిలిండర్ల సరఫరా, శనివారం 23,715 సిలిండర్లు సరఫరా జరిగింది. వినియోగ డిమాండ్‌కు అనుగుణంగానే ప్రభుత్వం చొరవతో కంపెనీల నుంచి ఏజెన్సీలకు సిలిండర్లు వస్తున్నాయి.

కృత్రిమ కొరత సృష్టించి..

యుద్ధం, కంటైనర్ నిలిపివేత, అంతర్జాతీయ రవాణా ఇబ్బందులు అనే వార్తలు వెలువడగానే గ్యాస్ కృత్రిమ కొరత కుట్ర ప్రారంభమైంది. దీనిలో భాగంగానే గత ఐదు రోజులుగా ఏజెన్సీలు డోర్ డెలివరిని నిలిపివేసి ప్రజలను భయాందోళకు గురి చేశాయి. అవసరమైన ప్రజలను ఏజెన్సీల వద్దకు రప్పించుకున్నాయి. వారిని ఎండలో నిలబెట్టాయి. ఒక్కొక్కరుగా ఏజెన్సీది చేరుకోవడంతో భారీ క్యూ ఏర్పాడాయి. ఎండలో నాలుగైదు గంటలు ప్రజలను నిలబెట్టి, సిలిండర్ దొరకటం కష్టమే..! గ్యాస్ కొరత వాస్తవమే..! అనే సంకేతాన్ని సమాజంలోకి పంపాయి. ప్రజలను భయాందోళనకు గురి చేసి దర్జాగా దోపిడి సాగిస్తున్నాయి.

సామాన్యుడికి చుక్కలే..

ఎజెనీల ధన దాహానికి ప్రజలు పడుతున్న ఇబ్బందులు వర్ణణాతీతం. శనివారం సిలిండర్ ధర రూ.905 ఉండగా, క్యూలైన్‌లో ఉన్న వారి నుంచి నిర్ణయగా రూ.1100 వసూలు చేస్తున్నారు. అయితే ఒక్కో ఏజెన్సీ ఒక్కో డెలివరీ ఆటోను మాత్రమే రూట్‌లో తిప్పుతుంది. అత్యవసరం అని ఏజెన్సీకి ఫోన్ చేసిన అక్కడకొచ్చి కోరిన వారి నుంచి రూ.2 వేలు తీసుకుని సదరు వినియోగదారుడి వివరాలను రూట్‌లో ఉన్న ఆటో డ్రైవర్‌కు చేరవేస్తున్నారు.

10 రోజుల క్రితం బుక్ చేసుకున్న వారి సిండర్లను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. దీని కోసం అధికారులకు దొరక్కుండా ఓటీపీ మోసానికి పాల్పడుతున్నారు. బుక్ చేసుకున్న వారికి ఏజెన్సీ ఉద్యోగ/ డెలివరీ బాయ్ ఫోన్ చేసి మీ ఇంటికి సిలిండర్ తీసుకొస్తున్నానని, ఓటీపీ చెప్పాలని కోరుతున్నారు. వీరి అక్రమ దందా గుట్టు తెలియని ప్రజలు ఓటీపీ చెప్పేస్తునారు. ఆ సిలిండర్ బ్లాక్ మార్కెట్ ఏజెన్సీలు తరలిస్తున్నాయి.

ఎంతకీ గ్యాస్ ఇంటికి రాకపోవడంతో ఓటీపీ చెప్పిన వినియోగదారులు ఏజెన్సీ వద్దకు వచ్చి లబోదిబోమంటున్నారు. ఓటీపీ అడిగిన ఏజెన్సీ నిర్వాహకులే, మిమ్మల్ని ఓటీపీ ఎవడు చెప్పమన్నాడంటూ వినియోగదారులపై ఎదురుదాడికి దిగుతున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. గ్యాన్ బ్లాక్ మార్కెట్ పోకుండా అరికట్టేందుకు ఒక్కో ఏజెన్సీ ఒక్కో ప్రత్యేక అధికారిని నియమిస్తూ కలెక్టర్ ఈ నెల 13న ఉత్తర్వులు ఇచ్చారు. ఏజెన్సీలు సాగిస్తున్న దందాను పసిగట్టిన ప్రజలు నుంచి ఫోన్లు వస్తున్నప్పటికీ.. సంబంధిత అధికారులు అటు వైపు కన్నెత్తైనా చూడకపోవడంతో కలెక్టర్ ఉత్తర్వులు కాగితాలకే పరిమితమయ్యాయి.

ఫిర్యాదులు పరిశీలించి చర్యలు తీసుకుంటాం

గ్యాప్ ఏజెన్సీలు పాల్పడుతున్న అవినీతి తెలుసుకునేందుదు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం. ప్రజల నుంచి అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయి. అన్ని ఏజెన్సీల పనితీరును నిశితంగా పరిశీలిస్తున్నాం. ప్రతి ఏజెన్సీకి ఒక ప్రత్యేక అధికారిని నియమించాం. క్విక్ రెస్పాన్స్ టీమ్‌లు పరిశీలన చేస్తున్నాయి. నిబంధనలు పాటించని ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటాం

పి. వాణి, ఇన్‌చార్జి డీఎస్‌వో.

అధికారులకు ఫోన్ చేసినా పట్టించుకోవడం లేదు

గ్యాస్ బుక్ చేశా. ఇంటికి డెలివరీ రాలేదు. ఏజెన్సీ వద్దకు వచ్చా ఇక్కడ భారీ క్యూలైన్ ఉంది. ఆఫీస్ లోపల బిల్ చేయించుకుని, సిలిండర్‌తో క్యూలైన్‌లో నిలబడ్డా. బిల్లులో రూ.935 ఉంది. కానీ సిలిండర్ ఇచ్చే వ్యక్తి రూ.1,100 బడిగాడు. అంతెందుకు అని ప్రశ్నిస్తే నాపై ఏజెన్సీ నిర్వాహకులు విరుచుకుపడ్డారు. దీంతో తహసీల్దార్‌కు ఫోన్ చేసి విషయం చెప్పా. వస్తాను అంటున్నారే కానీ రాలేదు.

–ఖాదర్ బాషా, చిట్టినగర్

ఓటీపీ అడిగి మోసం చేశారు

పది రోజుల క్రితం గ్యాస్ బుక్ చేశా. మాకు ఎప్పుడు డెలివరీ ఇచ్చే వ్యక్తి ఈ నెల 12న ఫోన్ చేసి సిలిండర్ తీసుకొస్తున్నాను. ముందుగా ఓటీపీ చెప్పాలని అడిగాడు. నమ్మకస్తుడే కదా అని ఓటీపీ చెప్పా, కానీ సిలిండర్ తీసుకురాలేదు. ఏం జరిగిందో తెలుసుకుందామని కుమ్మరిపాలెంలోని ఏజెన్సీ వద్దకు వచ్చా. బుక్ చేసుకున్నాం కదా.. అని లైన్లో నిలబడ్డా. నాలుగు గంటలు ఎండలో నిలబడిన తర్వాత నాకు సిలిండర్ ఇవ్వడం కుదరదని, రెండు రోజుల క్రితమే డెలివరీ జరిగిందని చెప్పారు. ఆఫీసులో అడిగితే 'నిన్ను ఓటీపీ ఎవడు చెప్పమన్నాడు' అని ఎదురుదాడి చేశారు. వాళ్లే మోసం చేసి, తిరిగి నన్ను తిడుతున్నారు.

–ఇంతియాజ్, వించిపేట

బుక్ చేసి 15 రోజులైనా ఇవ్వలేదు

15 రోజుల క్రితం సిలిండర్ బుక్ చేశా. ఇంటికి డెలివరీ రాలేదు. ఫోన్ చేస్తుంటే.. ఇంటికే పంపిస్తామంటూ నెట్టుకొస్తున్నారు. వీళ్లు పంపరని అర్థమై ఏజెన్సీ వద్దకు వచ్చా. సిలిండర్ కావాలంటే మళ్లీ బుక్ చేసుకోమని చెబుతున్నారు. 15 రోజుల క్రితం బుక్ చేసిన సిలిండర్ ఏమైందని అడిగా. 'సిలిండర్ కావాంటే చెప్పింది చెయ్యండి" అంటున్నారు.

# ఎల్పీజీ గ్యాస్ కొరత.. మార్కెట్లో వారికి పెరిగిన డిమాండ్



**మార్చి 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** ఇరాన్, ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా దేశంలో వాణిజ్య ఎల్పీజీ గ్యాస్ సిలిండర్ల కొరత నెలకొన్న సంగతి తెలిసిందే. దీని ప్రభావం హోటళ్లు, హాస్టళ్లపై తీవ్రంగా పడింది. గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగా కొంతమంది వ్యాపారాలు మూసేసుకోగా.. మరికొందరు టిఫిన్ రేట్లు పెంచారు. ఇంకొంతమంది పాతకాలం కట్టెల పొయ్యిలవైపు మళ్లారు. అయితే యుద్ధం కారణంగా ఇంతమంది ఇబ్బందులు పడుతున్నా.. మరికొందరికి మాత్రం అనూహ్యంగా డిమాండ్ తెచ్చిపెట్టింది. మంచి అవకాశాలు కల్పిస్తోంది. ఎల్పీజీ గ్యాస్ కొరత ప్రభావం ఇప్పుడు క్రమంగా క్యాటరింగ్ పరిశ్రమపైనా పడుతోంది. హోటళ్లు, హాస్టల్స్ వంటి వాటితో పాటుగా క్యాటరింగ్ పరిశ్రమలో కూడా ఇబ్బందులు మొదలయ్యాయి. పండుగల సీజన్ వచ్చేసింది. ఉగాది, శ్రీరామనవమి, రంజాన్ ఇలా వరుసగా పండుగలు ఉన్నాయి. వాటితో పాటు పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమైంది. అయితే ఎల్పీజీ గ్యాస్ కొరత కారణంగా శు భకార్యాలలో విందులు ఏర్పాటు చేయడానికి క్యాటరర్లు ఇబ్బందులు పడుతున్నారు. తెలుగు వారి పండుగలు, శుభకార్యాలు అంటే పిండివంటలు, వంటకాలు హోరెత్తాల్సిందే. మెనూలో ఎన్ని రకాల వంటకాలు ఉంటే తమకు అంత గౌరవం అనేలా తెలుగు ప్రజలు భావిస్తుంటారు.అయితే ఇప్పుడు ఇదే క్యాటరర్లకు తలనొప్పులు తెచ్చిపెడుతోంది. భారీ ఎత్తున వంటకాలు సిద్ధం చేయాలంటే వంట గ్యాస్ కావాల్సిందే. అయితే వంట గ్యాస్ సరఫరాలో నెలకొన్న ఇబ్బందులతో శుభకార్యాలలో క్యాటరింగ్ సేవలు అందించేందుకు క్యాటరర్లు ఇబ్బందులు పడుతున్నారు. ఎల్పీజీ గ్యాస్ కొరత కారణంగా తమ కార్యకలాపాలను తగ్గించుకోవాల్సి వస్తోందని, లేదంటే సేవలను తాత్కాలికంగా నిలిపివేయాల్సి వస్తోందని క్యాటరింగ్ కంపెనీలు చెబుతున్నాయి. గ్యాస్ సరఫరాపై నెలకొన్న అనిశ్చితి కారణంగా అనేకమంది క్యాటరర్లు ఇప్పటికే కొత్త బుకింగ్‌లను అంగీకరించడం మానేశారని క్యాటరింగ్ నిర్వాహకులు చెప్తున్నారు. మరోవైపు వ్యాపారాన్ని కొనసాగించడానికి మరికొంతమంది క్యాటరర్లు పాత కట్టెల పొయ్యిల వైపు మొగ్గు చూపడం ప్రారంభించారు. అయితే కట్టెల పొయ్యిపై వంట చేయటమనేది చాలా సవాళ్లతో కూడుకున్న వ్యవహారం. ఎల్పీజీ గ్యాస్ వంటతో పోలిస్తే కట్టెల పొయ్యిలపై వంట చేయడం ఆలస్యం కావటమే కాకుండా.. శ్రమతో కూడుకున్న ప్రక్రియ. ఇక శుభకార్యాలలో వందలాది మంది అతిథులకు పెద్ద మొత్తంలో వంటకాలు సిద్ధం చేయాలంటే మరింత ఎక్కువ సమయం పడుతుంది. అయినప్పటికీ కొంతమంది క్యాటరర్లు మ్ముందుగా అంగీకరించిన బుకింగ్స్ సేవలు అందించేందుకు వీటివైపు మొగ్గు చూపుతున్నారు. ఇదే కాకుండా కట్టెల పొయ్యిపై వంటలు వండాలంటే క్యాటరర్లను మరో సమస్య కూడా ఇబ్బంది పెడుతోంది. కట్టెల పొయ్యిని ఉపయోగించి పలు రకాల వంటకాలు వండే చెఫ్‌లు దొరకడం కష్టంగా మారింది. ఇప్పుడు ఉన్నవారికి ఎల్పీజీ గ్యాస్ మీద వంటలు వండటమే అలవాటు కానీ.. పాత కట్టెలపొయ్యిపై వంటలు వండిన అనుభవం ఉన్న వారు తక్కువ. పెళ్లిళ్లు, పండుగల సీజన్ కావటంతో ప్రస్తుతం ఇలాంటి వారికి డిమాండ్ పెరుగుతోందని క్యాటరింగ్ నిర్వాహకులు చెప్తున్నారు.. ఈ నేపథ్యంలో వీలైనంత త్వరగా ఈ సంక్షోభం ముగిసిపోవాలని క్యాటరర్లు, ఈవెంట్ ఆర్గనైజర్లు కోరుకుంటున్నారు.

## రౌడీ షీటర్లు మరియు నేర చరిత్ర గల వారి కదిలికలపై నిరంతరం నిఘా.

**చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తప్పవు- పల్నాడు జిల్లా పోలీసులు.**



**క్రైమ్ కౌంటర్ : నరసరావుపేట** –పల్నాడు జిల్లా ఎస్పీ.బి.కృష్ణారావు ఆదేశాల మేరకు పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఆదివారం అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధులలోని రౌడీషీటర్లు,నేరచరిత్ర కలవారికి పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ ఇచ్చారు.రౌడీ షీట్లు కలిగిన వ్యక్తుల ప్రవర్తన,వారు నిర్వహించే పనులు వారి జీవన విధానంపై ఎల్లప్పుడూ నిఘా ఉంటుందని,అలాంటి వారు నేర ప్రవృత్తి మానుకొని సత్ప్రవర్తనతో జీవించాలని, సమాజంలో మంచి పౌరులుగా బ్రతకాలని అన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని,ఎవరైనా పోలీస్ వారి సూచనలను బేఖాతరు చేసిన అట్టి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అంతేకాకుండా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాల వినియోగము అక్రమ రవాణా లాంటి నేరలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని ప్రతి ఒక్కరు మంచి ప్రవర్తనతో మెలగాలని సూచించారు.ఎవరైనా ఎక్కడైనా గొడవలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# కరెంట్.. తెగ వాడేస్తున్నారు

వారం నుంచి భారీగా పెరిగిన విద్యుత్తు డిమాండ్
7న గరిష్ఠంగా 274.6 మిలియన్ యూనిట్ల వినియోగం
3 రోజులుగా 272 మి.యూ. నమోదు.. గతేడాది 249 మి.యూ. మాత్రమే
పెరిగిన ఎలక్ట్రిక్ స్టవ్‌లు, కుక్కర్ల వినియోగం

**అమరావతి, మార్చి 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** రాష్ట్రంలో గడిచిన వారం రోజులుగా విద్యుత్తు వినియోగం భా రీగా పెరిగింది. గత ఏడాది మండువేసవిలో ఏప్రిల్, మే నెలల్లో గరిష్ఠ విద్యుత్తు వినియోగం 256 మిలియన్ యూనిట్లు కాగా, ఈ ఏడాది మార్చి నెల 7న 274.6 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదైంది. ఆ తర్వాత కూడా సగటు వినియోగం 270 మిలియన్ యూనిట్లుగా నమోదవుతూ వస్తోంది. ఈ నెల 12, 13, 14 తేదీల్లోనూ వరుసగా 272 మిలియన్ యూనిట్ల వినియోగం నమోదైంది. గత ఏడాది మార్చి 1 నుంచి 15 వరకు గరిష్ఠ విద్యుత్తు వినియో గం 248.88 మిలియన్ యూనిట్లు మ్రాూర తమే. గతేడా ది ఇదే సమయానికి వినియోగించిన విద్యుత్తు కంటే ఈ సారి 9.15 శాతం ఎక్కువగా వాడుతున్నారు.

ఉష్ణోగ్రతలు.. యుద్ధం

వారం రోజులుగా అకస్మాత్తుగా విద్యుత్తు వినియోగం భారీగా పెరగడానికి రెండు కారణాలు ఉన్నాయి. ఒకటి అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండటం. మరొకటి పశ్చిమాసియా యుద్ధ ప్రభావం. మార్చి మొదటి రోజు నుంచే 35 డిగ్రీలకు మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వాతావరణంలో ఉక్కపోత కూడా పెరిగింది. ఈ కారణంగా సహజంగానే విద్యుత్తు వినియోగం పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. అదే సమయంలో పశ్చిమాసియాలో యుద్ధ ప్రభావం కారణంగా వంట గ్యాస్ లభ్యత తగ్గుతుందనే ఆందోళనతో చాలా మంది గా ?యస్‌ను పొదుపుగా వాడుకుంటున్నారు. ఇండక్షన్ స్టవ్‌లు, ఎలక్ట్రిక్ రైస్ కుక్కర్ల వినియోగం గణనీయంగా పెరిగిందని విద్యుత్తు శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ కారణంగానే.. ఉదయం 8 గంటల నుం చి 10 గంటలలోపు విద్యుత్తు వినియోగం గతంలో కన్నా ఎక్కువ నమోదవుతోందని వివరిస్తున్నారు.

ఇదే ట్రెండ్ కొనసాగితే..

గత ఐదేళ్లలో ఏప్రిల్, మే నెలల్లో గరిష్ఠ విద్యుత్తు వినియోగం 256 మిలియన్ యూనిట్లు. ఈ ఐదేళ్ల వినియోగం ఆధారంగా ఈ ఏడాది మే నెలలో గరిష్ఠంగా 280 మిలియన్ యూనిట్ల విద్యుత్తు వినియోగం ఉండొచ్చని విద్యుత్తు శాఖ అధికారులు అంచనా వేశారు. ఇటీవల జరిపిన సమీక్ష సమావేశంలో సైతం విద్యుత్తు శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ 280 మిలియన్ యూనిట్ల డిమాండ్‌కు తగిన విధంగా విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అయితే మార్చి నెల సగంలోనే 274.6 మిలియన్ యూనిట్లకు విద్యుత్తు వినియోగం చేర డం అధికారులను ఆందోళనకు గురి చేస్తోంది. ఇదే ట్రెండ్ కొనసాగితే మే నాటికి అంచనాలను మించి విద్యుత్తు వినియోగం 300 యూనిట్లకు చేరినా ఆశ్చర్యపోనక్కరలేదని అధికారులు చెబుతున్నారు.

గత మూడేళ్లలో వేసవిలో విద్యుత్తు వినియోగం

2025 మార్చిలో గరిష్ఠ విద్యుత్తు వినియోగం 256.87 మిలియన్ యూనిట్లు. ఆ ఏడాది ఏప్రిల్, మేలో వాతావరణ మార్పుల కారణంగా విద్యుత్తు వినియోగం గణనీయంగా తగ్గింది. సగటు వినియోగం 240 మిలియన్ యూనిట్లుగా నమోదైంది. 2024 మార్చిలో గరిష్ఠ వినియోగం 246 మిలియన్ యూనిట్లు. ఆ ఏడాది ఏప్రిల్, మేలో గరిష్ఠంగా 262 మిలియన్ యూనిట్లకు చేరింది. 2023 మార్చిలో గరిష్ఠ విద్యుత్తు వినియోగం 231 మిలియన్ యూనిట్లు. ఆ ఏడాది ఏప్రిల్, మేలో గరిష్ఠంగా 247.91 మిలియన్ యూనిట్లకు చేరింది

క్రైం కౌంటర్ క్రిష్ణా

## సమాజ సేవ కార్యక్రమంలో మరో ముందడుగు వేసిసిన లయన్ ఇంజనీర్ రావి సురేష్ బాబు..

*పేద వృద్దులకు ఆర్థిక సహాయం తో పాటు 200 మందికి అన్నదానం వితరణ..*

*ఎందరో సహాయ సహకారాలను పెదాలకు అందిస్తూ మన్ననలు పొందుతున్న రావి సురేష్ బాబు..*





**కృష్ణ జిల్లా,పెనమలూరు, మార్చ్ 15:** సమాజ సేవలో భాగంగా లయన్ ఇంజనీర్ రావి సురేష్ బాబు లయన్స్ క్లబ్ ఆఫ్ విజయవాడ రూరల్ సెక్రటరీ 5000/- రూపాయలు మరియు నిత్యావసర సరుకులు,ఆహార పదార్థాలను విరాళంగా కన్నా కొడుకులని మరియు తన కుటుంబాన్ని కోల్పోయినా వృద్ధుడైన గుమ్మడి కోటేశ్వరరావు కు అందించారు.ఈ సహాయా కార్యక్రమంలో యానమదల మధన్, షేక్ సలీం, పోతురాజు నాగ శ్రీనివాస రావు, షేక్ మొహిదిన్ పాల్గొన్నారు. అనంతరం మద్దూరు గ్రామంలోని లోని ఎస్ సి / ఎస్ టీ అంబేద్కర్ కాలనీ లో 200 మంది పేద కుటుంబాలతో పాటు వృద్ధులకు నివసితులకువృద్ధులు మరియు కార్మికులకు అన్నదానం వితరణ చేశారు. ఈ కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి సేవ చేయడం ద్వారా చేసే చిన్న సహాయం కూడా పెద్ద మార్పును తీసుకురాగలదని ఈ సేవ కార్యక్రమం మరోసారి నిరూపించింది.

# గ్యాస్ కొరతపై హైఅలర్ట్!

**హోటళ్ల నిర్వాహకులతో చర్చించాలని నిర్దేశం**

**ఆ వెంటనే క్యాబినెట్ సబ్‌కమిటీ భేటీ**


**ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో చర్చలు**

**గ్యాస్ సరఫరాకు ప్రత్యామ్నాయాలపై దృష్టి**

**నగరాల్లో పైపుల ద్వారా సరఫరాకు మొగ్గు**

**పైప్డ్ గ్యాస్ కంపెనీలతో భేటీకి మంత్రుల నిర్ణయం**

**ఆందోళన వద్దంటూ ప్రజలకు మంత్రుల భరోసా**



**అమరావతి, మార్చి 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్)::** రాష్ట్రంలో వంట గ్యాస్ కొరతను అధిగమించేందుకు ప్రభుత్వం నడుం బిగించింది. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారించింది. పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధం నేపథ్యంలో ఎల్‌పీజీ దిగుమతులకు తీవ్ర అంతరాయం ఏర్పడిన సంగతి తెలిసిందే. దీంతో రాష్ట్రంలో కూడా వంట గ్యాస్ కొరత ఏర్పడింది. ఈ సమస్య తీవ్రతపై సీఎం చంద్రబాబు స్పందించారు. శనివారం ఉదయం అందుబాటులో ఉన్న పలువురు మంత్రులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో గ్యాస్ కొరతపై ఆరా తీశారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితిని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజలు ఆందోళన చెందకుండా ఈ సమస్యను సమర్థంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వపరంగా ఎలాంటి చర్యలు తీసుకోవాలో.. ఎంత మేరకు చేయగలమో అంతా చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని దిశానిర్దేశం చేశారు. మరోవైపు హోటళ్ల నిర్వాహకులు, భాగస్వామ్య పక్షాలతో చర్చలు జరిపి.. వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని మంత్రులకు సూచించారు.

**వివరాలు ఏవీ?**

ముఖ్యమంత్రి టెలీ కాన్ఫరెన్స్ అనంతరం గ్యాస్ సమస్య పరిష్కారంపై నియమించిన మంత్రివర్గ ఉపసంఘం శనివారం విజయవాడలోని పౌరసరఫరాల శాఖ భవన్‌లో అత్యవసరంగా భేటీ అయింది. ఈ భేటీకి మంత్రులు పయ్యావుల కేశవ్, అచ్చెన్నాయుడు ప్రత్యక్షంగా హాజరుకాగా.. మరో మంత్రి నాదెండ్ల మనోహర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. రాష్ట్రంలో ఎల్పీజీ సిలిండర్లు సరఫరా చేస్తున్న చమురు కంపెనీలకు చెందిన రాష్ట్రస్థాయి కో-ఆర్డినేటర్, బీపీసీఎల్, హెచ్‌సీఎల్, ఐవోసీఎల్ ప్రతినిధులతోపాటు ఉన్నతాధికారులతో మంత్రులు చర్చించారు. రాష్ట్రంలో వంట గ్యాస్ రోజువారీ డిమాండ్ ఎంత?. ప్రస్తుతం ఎంత మేరకు సరఫరా చేయగలుగుతున్నారు?. ఏ కంపెనీ ఎన్ని సిలిండర్లు సరఫరా చేస్తోందనే సమాచారాన్ని అడిగారు. అయితే.. సదరు వివరాలు తమ వద్ద లేకపోవడంతో అధికారులు నోరెళ్లబెట్టారు. ఆ వివరాలను వెంటనే సమర్పిస్తామని చెప్పారు.

**ప్రత్యామ్నాయాలపై..**

రాష్ట్రంలో ప్రస్తుతం గ్యాస్ కొరత నెలకొన్నందున ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గ్యాస్ సరఫరా చేసే అవకాశాలపై మంత్రులు చర్చించారు. విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం, అనంతపురం, కడప, కర్నూలు, కాకినాడ తదితర నగరాల్లో ఇంటింటికీ గ్యాస్ పైప్‌లు ఏర్పాటు చేసినందున.. ఆ పైప్‌లైన్ల ద్వారా రిఫైనరీల నుంచి గ్యాస్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని క్యాబినెట్ సబ్ కమిటీ నిర్ణయించింది. వెంటనే పైప్డ్ గ్యాస్ కంపెనీలతో సమావేశమై చర్చించాలని మంత్రులు నిర్ణయించారు. గృహావసరాలకు ఆన్‌లైన్‌లోనే గ్యాస్ బుక్ చేయాలని, వినియోగదారుల నుంచి ఓటీపీ తీసుకున్న తర్వాతే గ్యాస్ సిలిండరు డెలివరీ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకుని రాష్ట్రంలో గ్యాస్ సరఫరా వ్యవస్థలను మరింత పటిష్ఠం చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రిఫైనరీల్లో గ్యాస్ ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్యాస్ సిలిండ్లను బ్లాక్ మార్కెట్‌కు తరలించకుండా కట్టుదిట్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేం ద్రాల్లో కంట్రోల్ రూములు ఏర్పాటు చేసి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించాలని నిర్ణయించారు. బ్లాక్ మార్కెట్ కు పాల్పడినవారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు.

**ప్యానిక్ బుకింగులు వద్దు: పయ్యావుల**

రాష్ట్రంలో వంట గ్యాస్ సరఫరాలో తలెత్తిన సమస్యలను అధిగమించేందుకు ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకుంటోందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. క్యాబినెట్ సబ్ కమిటీ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడారు. గ్యాస్ కొరతపై ఆందోళన చెందాల్సిన అవసరంలేదని, ప్యానిక్ బుకింగ్‌లు చేయవద్దని కోరారు. వాణిజ్య సిలిండర్ల సరఫరా విషయంలో ఆసుపత్రులు, హాస్టళ్లు వంటివాటికి ప్రాధాన్యమిస్తున్నామన్నారు. గ్యాస్ కొరతపై సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. ప్రస్తుతం 95 శాతం ఆన్‌లైన్ బుకింగ్‌లు జరుగుతున్నాయని, 88 శాతం వరకు ఓటీపీ ఆధారిత గ్యాస్ సిలిండర్ల డెలివరీ జరుగుతోందని తెలిపారు. పైపుల ద్వారా నేచురల్ గ్యాస్‌ను సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు.

**కొరత లేదు: కమిషనర్ గౌర్**

రాష్ట్రంలో గృహావసరాలకు ఎలాంటి గ్యాస్ కొరత లేదని పౌరసరఫరాలశాఖ కమిషనర్ సౌరభ్ గౌర్ తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 17,972 టన్నుల ఎల్పీజీ స్టాక్ అందుబాటులో ఉన్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్యాస్ సరఫరాపై వదంతుల కారణంగానే ప్యానిక్ బుకింగ్‌లు పెరిగాయని, ఇలాంటి బుకింగ్‌లు చేయకుండా చూడాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్లు ఎల్పీజీ పంపిణీదారులతో రోజువారీ సమీక్షలు నిర్వహించాలని, వినియోగదారులకు అవసరమైనప్పుడు మాత్రమే సిలిండర్లు బుక్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్లు తప్పనిసరిగా స్టాక్, పెండింగ్ బుకింగ్స్, సిలిండర్ల డెలివరీ సమయాలను తెలియజేస్తూ డిస్‌ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# దారుణం.. విధి నిర్వహణలో కానిస్టేబుల్ నిర్వాకం..

**విజయవాడ, మార్చి 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** విధి నిర్వహణలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ నిర్వాకంతో సోదరులు తీవ్రగాయాలతో ఆసుపత్రి పాలయ్యారు. వారిలో ఒకరు మరణించగా.. మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కృష్ణాజిల్లా గన్నవరం జాతీయ రహదారిపై ఆర్టీవో చెక్ పోస్ట్ సమీపంలో ఆదివారం ఉదయం పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. కేసరపల్లి నుంచి పెద్దఅవుటుపల్లికి సోదరులు ప్రణయ్ (21), కౌశిక్ (16) వెళ్తున్నారు. చెక్ పోస్ట్ సమీపంలో ట్రాఫిక్ పోలీసులను చూసి వాహనాన్ని వెనక్కి మళ్లించేందుకు వారు ప్రయత్నించారు. ఆ సమీపంలోనే అక్కడే ఉన్న పోలీస్ కానిస్టేబుల్ పరిగెత్తుకుంటూ వచ్చి.. స్కూటీని బలంగా తన్నాడు.అదే సమయంలో ఎదురుగా వస్తున్న ఐషర్ వాహనాన్ని స్కూటీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో సోదరులిద్దరు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సహాయంతో పోలీసులు వారిని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ.. అన్నయ్య ప్రణయ్ మరణించాడు. తమ్ముడు కౌశిక్ పరిస్థితి సైతం విషయంగానే ఉన్నట్లు సమాచారం. స్కూటీని తన్నిన పోలీస్ కానిస్టేబుల్ సీసీ ఫుటేజ్.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## 10వ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆదిత్య చౌదరి



**ఏలూరు జిల్లా ముదినేపల్లి::: క్రైం కౌంటర్ న్యూస్ ప్రతినిధి::::** 10వ తరగతి విద్యార్థిని,విద్యార్దులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఆదిత్య చౌదరి పెద్దపాలపర్రు గ్రామంలోని ఈదర శోభనాద్రి చౌదరి మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులకు 16వతారీకు నుండి పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో విద్యార్థిని,విద్యార్దులకు శుభాకాంక్షలు తెలియచేస్తూ ముదినేపల్లి లోని పరీక్షా కేంద్రంలో ని తమకు ఇచ్చిన హాల్ టికెట్ ని విధిగా తీసుకు వెళ్లాలని, తరగతి గదికి పరీక్షలు రాసేందుకు వెళ్లే ప్రతి ఒక్కరూ తమ,తమ హాల్ టిక్కెట్ ని తీసుకు వెళ్లాలని, చేతి రాత కలములు అదనముగా తీసుకు వెళ్లాలని, పరీక్షలు రాసే తరగతి గదికి వెళ్ళటానికి 30 నిముషాలు ముందుగానే వుండాలని, మన స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలని,అధ్యాపకులు భోధించిన పాఠాలు లోని పరీక్ష పత్రాలలోని మీకు వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు ముందుగా రాసి,ప్రశ్నాపత్రాలు చూసి కంగారు పడకుండా ఎలాంటి ఆందోళనకి గురికాకుండా తరువాతమిగిలిన ప్రశ్నలకు సమాధానాలు ఆలోచించి రాయాలని సూచించారు. స్కూల్ నందు సాంఘీక శాస్త్రం భోదించే అధ్యాపకురాలు పీ.నాగమణి తన సొంతం ఖర్చుతో మీకు పరీక్షలు రాసుకునేందుకు,పరీక్షలు రాసే (ప్యాడ్) అట్టని,జామెంట్రీ బాక్స్ లను,పెన్నులు,స్కేలులను కొన్నారని,రిటైర్డ్ డైట్ ప్రిన్సిపల్ గన్నమనేని వెంకటేశ్వరరావు చేతుల మీదగా పంచి పెట్టారని,అధ్యాపకులు,మీతల్లి తండ్రులు మీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచి మార్కులు సాధించి మన స్కూలుకి మంచి పేరు తీసుకు రావాలని అన్నారు

# బైక్ ఇంజిన్ పొగ పీల్చి ఒకే కుటుంబంలో నలుగురి మృతి

**మార్చి 15 (క్రైమ్ కౌంటర్ న్యూస్):** అన్నమయ్య జిల్లా పుంగనూరు పట్టణంలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. త్యాగరాజు వీధిలో బైక్ నుంచి వెలువడిన విషపూరిత పొగ పీల్చి తాత, మనవడు, ఇద్దరు మనవరాళు నిద్రలోనే ప్రాణాలు విడిచారు. మెకానిక్ ఇచ్చిన అనాలోచిత సలహా ఒక కుటుంబాన్ని బలి తీసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మురళి అనే వ్యక్తి శనివారం తన బైక్ చెడిపోవటంతో మెకానిక్ షాపుకు తీసుకెళ్లాడు. ఇంజిన్ బోర్ చేయించి ఇంటికి తీసుకొచ్చాడు. ఇంజిన్ సెట్ అవ్వాలంటే రాత్రంతా బైక్‌ను ఆన్ చేసి ఉంచాలని మెకానిక్ సూచించాడు. దీంతో మురళి తన బైక్‌ను ఇంటి లోపల ఉంచి.. తలుపులన్నీ వేసి ఇంజిన్ ఆన్ చేశాడు. మురళి, రేవతి దంపతులు పైన గదిలో పడుకోగా.. కింద గదిలో తండ్రి రామచంద్రయ్య, కుమారుడు కార్తీక్, కవల కుమార్తెలు చరిత, చందన నిద్రించారు. గాలి ఆడే అవకాశం లేని ఆ ఇరుకు గదిలో రాత్రంతా వెలువడిన పొగ దట్టంగా పేరుకుపోయింది. ఉదయం చూసేసరికి నలుగురూ విగతజీవులుగా పడి ఉండటంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. సాధారణంగా వాహనాల నుంచి వెలువడే పొగలో కార్బన్ మోనాక్సైడ్ (జూ) అనే ప్రమాదకరమైన వాయువు ఉంటుంది. దీనికి రంగు, రుచి, వాసన ఉండవని నిపుణలు చెబుతున్నారు. మూసి ఉన్న గదుల్లో ఇంజిన్ ఆన్ చేసినప్పుడు.. ఈ వాయువు గాలిలోని ఆక్సిజన్ స్థానాన్ని ఆక్రమిస్తుందని.. మనం పీల్చే గాలి ద్వారా ఇది రక్తంలోని హిమోగ్లోబిన్‌తో కలిసిపోతుందని చెబుతున్నారు. దీనివల్ల మెదడుకు, గుండెకు ఆక్సిజన్ సరఫరా నిలిచిపోతుందని గాఢ నిద్రలో ఉన్నప్పుడు ఈ వాయువు ప్రభావం వల్ల మనిషికి ఊపిరి ఆడుతుందో లేదో కూడా తెలియదని అంటున్నారు. స్పృహ కోల్పోయి నిద్రలోనే ప్రాణాలు పోతాయిని చెబుతున్నారు. పుంగనూరు పట్టణంలోనూ ఇదే జరిగి ఉంటుందని అంటున్నారు. బైక్ లేదా కారు ఇంజిన్‌ను ఎప్పుడూ మూసి ఉన్న గదుల్లో స్టార్ట్ చేయకూడదని సూచిస్తున్నారు. కనీసం కిటికీలు, తలుపులు తెరిచి ఉంచాలని అంటున్నారు. ఇంజిన్ బోర్ చేసినప్పుడు వాహనాన్ని రాత్రంతా స్టార్టింగ్‌లో ఉంచాల్సిన అవసరం లేదని. ఒకవేళ ఉంచినా అది బహిరంగ ప్రదేశంలో మాత్రమే ఉండాలని సూచిస్తున్నారు. ఇళ్లలో గాలి, వెలుతురు వచ్చేలా వెంటిలేషన్ సరిగ్గా ఉండేలా చూసుకోవాలని.. జనరేటర్లు, పంపు సెట్లను కూడా ఇళ్ల లోపల వాడకూడదని అంటున్నారు.

క్రైం కౌంటర్ సినిమా

సోమవారం 16 మార్చి 2026



## జూనియర్ లయ వచ్చేస్తోంది..

తెలుగు సినిమా ఇండస్ట్రీలో 'ఫ్యామిలీ హీరోయిన్' అని ట్యాగ్ సంపాదించున్న అతి కొద్ది మందిలో లయ ఒకరు. 'స్వయంవరం' సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన ఆమె మొదటి సినిమాలోనే అందం, అభినయం పరంగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. 'ప్రేమించు', 'మనసున్న మారాజు', 'హనుమాన్ జంక్షన్', 'శివరామరాజు' తదితర సూపర్ హిట్ సినిమాల్లో నటించి తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరువైంది. అయితే హీరోయి న్ గా కెరీర్ పీక్స్ ఉన్న సమయంలోనే పెళ్లి చేసుకుందీ అందాల తార. భర్తతో పాఉటు అమెరికాకు వెళ్లిపోయి అక్కడే స్థిరపడిపోయింది. అయితే పిల్లలు పెద్ద వాళ్లు కావడంతో ఇండియాకు వచ్చేసి సెకెండ్ ఇన్నింగ్స్ ను ప్రారంభించింది లయ. గతేడాది నితిన్ హీరోగా నటించిన తమ్ముడు సినిమాతో రీ ఎంట్రీ ఇచ్చిందామె. అందులో హీరోకు అక్కగా నటించి మెప్పించింది. అయితే సినిమా పెద్దగా ఆడలేదు. ఇప్పుడు తన హిట్ జోడీ శివాజీతో కలిసి 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూస' అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకు వచ్చింది. గత వారం ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాం పాజిటివ్ టాక్ తో రన్ అవుతోంది.కాగా ఈ సినిమా ప్రమోషన్లలో పాల్గొన్న లయ తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. ఇదే సందర్భంగా తన కుమార్తె శ్లోక వెండితెర అరంగేట్రం గురించి కూడా మాట్లాడింది. నాలాగే శ్లోకకు నటనపై చాలా ఆసక్తి ఉందని. ఇప్పటికే తను కళలపై పట్టు సాధిస్తోంది. గతంలోనే రవితేజ నటించిన అమర్ అక్బర్ ఆంథోని సినిమాలో శ్లోక చిన్న పాత్రలో మెరిసింది. సరైన కథ, మంచి అవకాశం వస్తే కచ్చితంగా నా కూతురును వెండితెరకు పరిచయం చేస్తాను. ప్రేక్షకులు తనను ఎలా రిసీవ్ చేసుకుంటారో చూడాలి' అని లయ చెప్పుకొచ్చింది.కాగా ఇప్పటకే శ్లోకకు సోషల్ మీడియాలో మంచి ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. తన తల్లి లయతో కలిసి ఆమె చేసే డాన్స్ వీడియోలు, రీల్స్ నెట్టింట తెగ వైరల్ అవుతుంటాయి. దీనికి తోడు శ్లోకకు క్లాసికల్ డాన్స్‌లో కూడా ప్రావీణ్యం ఉంది. ఈ నేపథ్యంలో సినీ అభిమానులు కూడా లయ కూతురి ఎంట్రీ పట్ల ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.





## చేపల గురించి ఇది తెలిస్తే గిన్నెలు ఊడ్వాల్సిందే..

నాన్ వెజ్ ఆహారంలో చేపలు అత్యంత ప్రాముఖ్యత కలిగినవి. వీటిలో ఉత్తమ పోషకాలు పుష్కలంగా ఉంటాయి.. ఇవి మన శరీర ఆరోగ్యానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. గుండె జబ్బులతో బాధపడుతున్నవారు, అలాగే ఆరోగ్యంగా ఉండాలనుకునే వారు చేపలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చంటున్నారు ఆరోగ్య నిపుణులు.. చేపలలో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ ఆసిడ్లు పిల్లల పెరుగుదలకు అత్యవసరం. అంతేకాదు, ఇవి గుండె జబ్బులు రాకుండా నిరోధించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. చేపల కొవ్వు ద్వారా విటమిన్లు ఎ, డి, ఇ, కె మన శరీరానికి అందుతాయి. ఆకుకూరల ద్వారా లభించే విటమిన్ ఎ కన్నా చేపలలోని విటమిన్ ఎ తేలిగ్గా శరీరానికి లభిస్తుంది. చేపల కాలేయంలో ఉండే విటమిన్ డి ఎముకల పెరుగుదలకు, ఆహారంలో ఉన్న కాల్షియంను స్వీకరించడానికి, వినియోగానికి చాలా అవసరం. గట్టి ఎముకలు, పళ్లకు ఫ్లోరిన్ అత్యవసరం, ఇది చేపలలో లభిస్తుంది.

సముద్రపు చేపలలో అయోడిన్ అధికంగా ఉంటుంది. ఇవి ఇనుము, కాల్షియం, జింక్, భాస్వరం, ఫ్లోరిన్ వంటి ఖనిజాలను శరీరానికి బాగా ఉపయోగపడే రూపంలో అందిస్తాయి. రక్త వృద్ధికి హిమోగ్లోబిన్ అవసరం, ఇందుకు ఇనుము బాగా తోడ్పడుతుంది. ఇది చేపలలో విరివిగా లభిస్తుంది. వారంలో కనీసం రెండు లేదా మూడు సార్లు చేపలు తీసుకుంటే మనకు అనేక అద్భుతమైన లాభాలు కలుగుతాయి. వయసు మీద పడడం వల్ల సహజంగానే మతిమరుపు వస్తూ ఉంటుంది. కొందరికి ఇది తీవ్రతరమై అల్జీమర్స్‌కు కూడా దారి తీస్తుంది. అలాంటి సమస్య ఉన్నవారు చేపలను తినడం వల్ల ఆ సమస్య నుంచి బయటపడొచ్చని 2016లో పలువురు అమెరికన్ సైంటిస్టులు చేపట్టిన ఓ పరిశోధనలో వెల్లడైంది. చేపలను తినడం వల్ల మెదడు బాగా పనిచేస్తుందని, జ్ఞాపకశక్తి పెరుగుతుందని వారు చెబుతున్నారు.

చేపలను బాగా తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని అమెరికన్ జర్నల్ ఆఫ్ కార్డియాలజీలో ఓ అధ్యయన వివరాలను ప్రచురించారు. చేపలలో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ ఆసిడ్లు రక్తంలో ఉండే ట్రైగ్లిజరైడ్లను తగ్గిస్తాయి. దీంతో రక్తనాళాల్లో ఎలాంటి అడ్డంకులు ఏర్పడకుండా గుండె జబ్బులు రాకుండా ఉంటాయి. చేపలను తరచూ తినడం వల్ల వాటిల్లో ఉండే డోపమైన్, సెరటోనిన్ అనే హార్మోన్లు డిప్రెషన్‌ను తగ్గిస్తాయి. నిత్యం ఎదురయ్యే ఒత్తిడి, మానసిక ఆందోళన కూడా తగ్గుతాయని సైంటిస్టుల పరిశోధనల్లో వెల్లడైంది.

చేపలలో ఉండే ఒమెగా-3 ఫ్యాటీ ఆసిడ్లు కీళ్ల నొప్పులను తగ్గిస్తాయి. అలాగే పెద్దపేగు, నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, పాంక్రియాటిక్ క్యాన్సర్ తదితర క్యాన్సర్లు రాకుండా ఉంటాయని అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ఓ అధ్యయన వివరాలను ప్రచురించారు. స్త్రీలలో రుతుక్రమం సరిగ్గా ఉండాలన్నా, ఆ సమయంలో ఇతర అనారోగ్య సమస్యలు రాకుండా ఉండాలన్నా తరచూ చేపలను తినాలని వైద్యులు సూచిస్తున్నారు. ఈ విధంగా చేపలు సంపూర్ణ ఆరోగ్యానికి తోడ్పడతాయి.



## పెరుగు తింటారా..? అయితే..

పెరుగు అనేది ప్రోబయోటిక్.. ఇది మంచి బ్యాక్టీరియాతో కూడిన పోషకరమైన ఆహారం.. ఇది పేగు ఆరోగ్యానికి మద్దతు ఇస్తుంది.. ఇంకా జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. వేసవిలో పెరుగు తినడం ప్రయోజనకరంగా పరిగణించబడటానికి ఇది కూడా ఒక కారణం.. ఇంకా, పెరుగు చల్లదనాన్ని అందిస్తుంది.. పెరుగు ప్రోటీన్, కాల్షియం, లాక్టిక్ ఆమ్లం వంటి అనేక పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. మీ రోజువారీ ఆహారంలో పెరుగును చేర్చుకోవడం వల్ల కండరాల నుండి ఎముకల వరకు మీ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది మీ చర్మం, జుట్టుకు కూడా ప్రయోజనం చేకూరుస్తుంది. అయితే, కొంతమంది పెరుగు తిన్న తర్వాత కూడా ఆమ్లత్వం, ఎసిడిటీ గురించి ఫిర్యాదు చేస్తారు. ఇది సరికాని ఆహార కలయికల వల్ల కావచ్చు. పెరుగుతో ఏమి తినాలి..? ఏమి తినకూడదో ఈ కథనంలో తెలుసుకుందాం..ఆయుర్వేదం అనేక ఆహార నియమాలను వివరిస్తుంది. వాటిలో కొన్ని ఆహార కలయికలు చాలా ప్రయోజనకరంగా పరిగణిస్తారు. మరికొన్ని హానికరం కావచ్చు. పెరుగు కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ దానిని తప్పుడు ఆహారాలతో జత చేయడం వల్ల అసిడిటీ వంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి. పోషకాహార నిపుణురాలు శ్వేతా షా ప్రముఖ సెలబ్రిటీలకు ఆహార చిట్కాలను కూడా అందిస్తారు. పెరుగు తినడానికి సరైన మార్గాన్ని ఆమె వివరించింది.

ఈ తెల్లటి పదార్థాన్ని పెరుగులో కలపకండి.

పెరుగు చాలా ఆరోగ్యకరమైన ఆహారం అని శ్వేతా షా చెప్పారు. కానీ కొన్నిసార్లు, తప్పుడు ఆహార కలయిక కారణంగా, పెరుగు తిన్న తర్వాత కూడా, ఆమ్లత్వం లేదా గ్యాస్ సంభవించవచ్చు. పెరుగును ఉప్పుతో కలిపి తినకూడదని ఆమె మొదట సలహా ఇస్తున్నారు.. వేసవిలో, మనం తరచుగా రైతా తయారు చేసి తింటాము.. అయితే ఆయుర్వేదం ప్రకారం, ఉప్పు, పెరుగు ఆరోగ్యకరమైనవిగా పరిగణించబడవు.

చల్లదనాన్ని పొందాలంటే.. ఇలా చేయండి..

పెరుగును స్ట్రింగీ షుగర్ లేదా రాక్ షుగర్ తో తినడం వల్ల చల్లదనం కలుగుతుందని శ్వేతా షా అంటున్నారు. కాబట్టి, మీరు వేసవిలో పెరుగును ఇష్టపడితే, చక్కెర లేదా రాక్ షుగర్ తో తినడానికి ప్రయత్నించండి.

## సంజూ శాంసన్ ఎంట్రీ వెనుక మాస్టర్ ప్లాన్ ఇదే..

టీ20 ప్రపంచకప్ 2026లో భారత జట్టు సాధించిన అద్భుత విజయం వెనుక ఉన్న అసలు సిసలైన మాస్టర్ ప్లాన్‌ను హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తాజాగా బయటపెట్టారు. టోర్నీ మధ్యలో సంజూ శాంసన్‌ను జట్టులోకి తీసుకోవడం వెనుక ఉన్న కారణాలను ఆయన వివరించారు. ఈ నిర్ణయం ఏదో ఒక బౌలర్‌ను ఎదుర్కోవడానికో లేదా లెఫ్ట్-రైట్ కాంబినేషన్ కోసమో తీసుకున్నది కాదని, కేవలం అగ్రెసివ్ బ్యాటింగ్ కోసమేనని గంభీర్ స్పష్టం చేశారు. జియో స్టార్‌తో జరిగిన చర్చలో గంభీర్ టీమిండియా సరికొత్త బ్యాటింగ్ ఫిలాసఫీని విడమర్చి చెప్పారు.

భారత టాప్ ఆర్డర్‌లో ముగ్గురు లెఫ్ట్ హ్యాండ్ బ్యాటర్లు ఉన్నారని, ఆ క్రమాన్ని మార్చడానికే సంజూను తెచ్చారని వస్తున్న వార్తలను గంభీర్ కొట్టిపారేశారు. "గత ఏడాదిన్నర కాలంగా మా ఆలోచన ఒక్కటే.. క్రీజులోకి వెళ్ళామా, విధ్వంసం సృష్టించామా అన్నట్లుగా ఆడాలి. పవర్‌ప్లేలో మరింత దూకుడుగా ఉండాలనే ఉద్దేశంతోనే సంజూని బరిలోకి దింపాం. నా దృష్టిలో క్వాలిటీ బ్యాటర్ ఏ రకమైన బౌలర్నైనా ఎదుర్కోగలగాలి. ఆరు ఓవర్లలోనే ప్రత్యర్థిని కోలుకోలేని దెబ్బ తీయడమే మా లక్ష్యం" అని గంభీర్ చెప్పుకొచ్చారు. సంజూ శాంసన్ తనదైన రోజున మొదటి ఆరు ఓవర్లలోనే మ్యాచ్ ఫలితాన్ని మార్చేయగలడని కోచ్ ధీమా వ్యక్తం చేశారు.

అభిషేక్ శర్మ, సంజూ శాంసన్, ఇషాన్ కిషన్ వంటి టాప్-3 బ్యాటర్లు ఉండి, ఆ తర్వాత సూర్యకుమార్, హార్దిక్ పాండ్యా, తిలక్ వర్మ, శివం దూబే, అక్షర్ పటేల్ వంటి హిట్టర్లు ఉంటే అంతకంటే బలమైన బ్యాటింగ్ లైనప్ ఇంకేముంటుందని గంభీర్ ప్రశ్నించారు. అలాగే సంజూకు జట్టులో చోటు దక్కిన విషయాన్ని ఎంతో క్యాజువల్‌గా చెప్పినట్లు గంభీర్ వెల్లడించారు. జింబాబ్వే మ్యాచ్‌కు ముందు జిమ్‌లో కసరత్తులు చేస్తున్న సమయంలో.. రేపు నువ్వు ఆడుతున్నావు సంజూ అని చెబితే, సంజూ కూడా అంతే కూల్‌గా రానివ్వండి చూసుకుందాం అని బదులిచ్చినట్లు గంభీర్ గుర్తు చేసుకున్నారు. కోచ్-ప్లేయర్ లా కాకుండా ఒక స్నేహితుడిలా తాను ఆటగాళ్లతో ఉంటానని ఆయన తెలిపారు. యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఫామ్‌పై వస్తున్న విమర్శలకు కూడా గంభీర్ తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. 2014 ఐపీఎల్‌లో వరుసగా మూడు సార్లు డకౌట్ అయిన తన వ్యక్తిగత అనుభవాన్ని గుర్తు చేస్తూ అభిషేక్ కు ధైర్యం చెప్పారు. "నువ్వు ఫామ్‌లో లేవని జనం అంటారు, కానీ నువ్వు కేవలం పరుగులు మాత్రమే చేయలేకపోతున్నావు. క్రీజులో 20-30 బంతులు ఆడితే తప్ప ఎవరి ఫామ్‌ను జడ్జ్ చేయలేం. లోకం ఏమనుకుంటుందో నీకు అనవసరం, డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న 30 మంది నీ గురించి ఏమనుకుంటున్నారనేదే ముఖ్యం. మొదటి బంతికే సిక్స్ కొట్టాలనిపిస్తే ఏమాత్రం సంకోచం లేకుండా కొట్టేయ్" అని అభిషేక్‌కు గంభీర్ పిలుపునిచ్చారు. టీమిండియా సాధించిన ఈ ప్రపంచకప్ విజయంలో ప్రతి ఆటగాడిపై మేనేజ్‌మెంట్ కు పూర్తి నమ్మకం ఉందని ఆయన పునరుద్ఘాటించారు.



## కేకేఆర్ కెప్టెన్‌గా మళ్లీ రహానే..

ఐపీఎల్ 2026 సీజన్ ఆరంభానికి ముందే కోల్‌కతా నైట్‌రైడర్స్ క్యాంప్‌లో కీలక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. గత సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయినప్పటికీ, వెటరన్ బ్యాటర్ అజింక్య రహానేపై కేకేఆర్ మేనేజ్‌మెంట్ మరోసారి నమ్మకం ఉంచింది. 37 ఏళ్ల ఈ ముంబై బ్యాటర్, ఈ ఏడాది కూడా జట్టును ముందుండి నడిపించబోతున్నాడని సమాచారం. అనుభవం దృష్ట్యా రహానేనే సరైన ఎంపిక అని ఫ్రాంచైజీ భావిస్తోంది. గత సీజన్‌లో 13 మ్యాచ్‌ల్లో 390 పరుగులు చేసి జట్టులో టాప్ స్కోరర్‌గా నిలిచిన రహానే, ఈసారి కూడా వన్ డౌన్ (నెం.3) పొజిషన్‌లోనే బ్యాటింగ్‌కు వచ్చే అవకాశం ఉంది.జట్టు కూర్పు విషయంలో ఈసారి కేకేఆర్ చాలా పకడ్బందీగా వ్యవహరించింది. ముఖ్యంగా వేలంలో న్యూజిలాండ్ స్టార్లైన ఫిన్ అలెన్, టిమ్ సీఫెర్ట్, రచిన్ రవీంద్రలతో పాటు ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ కామెరూన్ గ్రీన్‌ను సొంతం చేసుకుంది. వీరంతా టాప్ ఆర్డర్ బ్యాటర్లే కావడంతో ఓపెనింగ్‌లో ఎవరిని దింపాలనేది ఇప్పుడు రహానేకు పెద్ద తలనెప్పిగా మారింది. ఒకవైపు సునీల్ నరైన్ లాంటి విధ్వంసకర ఓపెనర్ ఉండగా, మరోవైపు ఈ నలుగురు విదేశీ స్టార్లలో ఎవరిని తుది జట్టులోకి తీసుకోవాలనేది ఆసక్తికరంగా మారింది. మతీషా పతిరన, రోవ్‌మన్ పావెల్ వంటి పవర్‌ఫుల్ ప్లేయర్లు కూడా రేసులో ఉన్నారు.అయితే, సీజన్ ప్రారంభానికి ముందే కేకేఆర్‌కు ఒక పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. స్టార్ పేసర్ హర్షిత్ రాణా గాయం కారణంగా ఐపీఎల్ 2026 మొత్తానికి దూరమయ్యాడు. ఫిబ్రవరిలో నవీ ముంబైలో జరిగిన టీ20 ప్రపంచకప్ వార్మప్ మ్యాచ్‌లో సౌతాఫ్రికాతో ఆడుతుండగా అతడు గాయపడ్డాడు. రూ.4 కోట్లకు రిటైన్ చేసుకున్న కీలక బౌలర్ అందుబాటులో లేకపోవడం జట్టు బౌలింగ్ విభాగంపై ప్రభావం చూపే అవకాశం ఉంది. హర్షిత్ స్థానాన్ని భర్తీ చేసే ఆటగాడి కోసం మేనేజ్‌మెంట్ అన్వేషిస్తోంది. మరోవైపు, బంగ్లాదేశ్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ స్థానంలో జింబాబ్వే స్పీడ్‌స్టర్ బ్లెస్సింగ్ ముజరబానీని కేకేఆర్ ఒప్పందం చేసుకుంది. ముస్తాఫిజుర్‌ను రూ.9.20 కోట్లకు కొనుగోలు చేసినప్పటికీ, బీసీసీఐ సూచన మేరకు అతడిని జట్టు నుంచి తప్పించి ముజరబానీని రిప్లేస్‌మెంట్‌గా తీసుకున్నారు. దీంతో బౌలింగ్ విభాగంలో కొత్త రక్తం చేరినట్లయింది. మొత్తానికి రహానే సారథ్యంలో, కొత్త విదేశీ ఆటగాళ్ల అండతో కేకేఆర్ ఈసారి తన నాలుగో ఐపీఎల్ టైటిల్ వేటను ఎలా కొనసాగిస్తుందో చూడాలి.



Published & Owned by katikala Vara Prasad, Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.AP-522006.published at D.no465 Le out no2,Dodleru Road.Ysr Jaganannna colony,Krosuru,Guntur AP-522410, Chief Editor Katikala Vara Prasad Reg No's: RNI APTEL/2015/62250, APTEL/25/A2478 & APTEL/25/A2844,APTEL/25/A2843, Ph:9849707349 .
email:kvp6858@gmail.com, website :www.crimecounter.In